నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
6 నవంబర్
2023
పేజీలు 12
గుంటూరు
పల్నాడు

- నిజాలు చెబుతూ ముందుకెళ్ళడమే మన కర్తవ్యం
- పార్టీ శ్రేణులను కార్యోన్ముఖులను చేసిన
- ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి
- టీడీపీ పాలనలో అభివృద్ధికి ఆమడ దూరం
- వైసీపీ హయాంలో ప్రగతి పథం
- ఎమ్మెల్యే మద్దాళి గిరి



## జగన్ సీఎంగా కొనసాగడం

# చారిత్రక అవసరం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ముఖ్యమంత్రి వైయస్ జగన్ సుపరిపాలన ఫలితంగా రాష్ట్రంలోని పేదలు సగర్వంగా తలెత్తుకు బతుకుతున్నారని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో పేదలు గెలవాలంటే... ప్రజలకు జరుగుతున్న మేలు కొనసాగాలంటే... మరో 30 సంవత్సరాల పాటు వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంఘటితంగా.. సమైక్యంగా.. ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు భిన్నంగా గుంపులు కట్టినా.. గ్రూపు రాజకీయాలు చేసినా.. సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు క్లస్టర్ – 4 ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మద్దాళి గిరి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ సమావేశానికి క్లస్టర్ – 4 అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రానున్నవి ఆషామాషీ ఎన్నికలు కాదన్నారు. పేదల పక్షాన వైయస్ జగన్ ఒక్కరే నిలబడితే.. పెత్తందారుల తరుపున మిగిలిన పార్టీలన్నీ దండుకట్టి మనపై దండయాత్రకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమయంలో గెలుపును లక్ష్యంగా చేసుకుని సుశిక్షితులైన సైనికుల్లా ప్రతి ఒక్కరూ పోరాటానికి సన్నద్ధంగా ఉండాలని సూచించారు. అది జరగాలంటే ముందు మీరంతా క్షేత్రస్థాయిలో బలపడి, తద్వారా పార్టీని మరింత పటిష్టపరచాలని కోరారు. పార్టీ జెండా భుజాన మోసే ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ మిగతా 3వ పేజీలో

# శారీరక ధృత్వాన్ని కలిగించేవే క్రీడలు

## జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శారీరక ధృడత్వానికి, మానసిక ఉల్లాసానికి ఏదో ఒక స్పోర్ట్ ను అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక కలక్టరేట్‌కు ఎదురుగా వున్న ఆఫీసర్స్ క్లబ్  కొత్త షెటిల్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పి. శామ్యూల్ జొనాధన్, ఎస్పీ పీటీఓ డిజిపి కార్యాలయం పి. శివారెడ్డి, ఏపిసిఎఫ్ఎస్ఎస్ సి.ఈ.ఓ బి. సునీల్ కుమార్ రెడ్డి, సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ విల్సన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శారీరక ధృడత్వానికి , మానసిక ఉల్లాసానికి ఏదో ఒక స్పోర్ట్‌ను అలవాటు మిగతా 3వ పేజీలో



## సమస్యలపై సెగ్మెంట్లపై

# ఫోకస్ పెట్టిన జగన్!!



- ఎమ్మెల్యేల దిశ మారుస్తున్న అధిష్టానం
- అసంతృప్తి నేతలకు బుజ్జగింపులు, పదవుల హామీలు
- నేతల మధ్య నెలకొన్న అగాదం తొలగింపు యత్నం
- చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో వచ్చిన వ్యతిరేకతపై ఆరా
- ఇక నుంచి పార్టీ ఆదేశాలతోనే నడవాలని ఆదేశం
- ఎన్నికల నోటిఫికేషన్‌లోగా బలమైన సెగ్మెంట్లుగా రూపాంతరం

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడుతోన్న నేపథ్యంలో సమస్యాత్మక నియోజకవర్గాలపై ముఖ్యమంత్రి జగన్ ఫోకస్ పెట్టినట్లు గా సమాచారం అందుతోంది.చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో జరిగిన పరిణామాలు, ఆయన అరెస్టు కారణంగా వచ్చిన సింపతిని పరిగణలోకి తీసుకుని వ్యూహాత్మకంగా ముందుకు వెళ్ళాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో రెండు పార్టీలు కలయిక వైసిపి కొద్దిగా ఇబ్బందిగల పరిణామాలు ఉండవచ్చన్న సంకేతాలు వెలువడుతోన్న క్రమంలో వాటి కంటే ఒక అడుగు ముందుగా ఉండాలన్న భావనతో అధికార పార్టీ వ్యూహాత్మక అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను లేకుండా చేసేందుకు వైసిపి అధిష్టానం పెద్దలు రంగంలోకి దిగినట్లుగా తెలుస్తోంది. పార్టీ కేడర్‌ను చైతన్యం చేయాలన్న భావనతో మాచర్ల నియోజక వర్గంలో వైసిపి సామాజిక సాధికార యాత్రను చేపట5తీ్టఇంది. దీంతో కార్యకర్తలు కార్యక్రమాలన్నీ విజయవంతం చేయడంతో పాటుగా వారిలో జోష్ పెరిగింది.ఇదిఇలావుండగా,గడిచిన నాలుగేళ్ళుగా పాలనపైనే దృష్టి సారించిన వైసిపి ఎన్నికల ఏడాదిలో పార్టీ,నియోజక వర్గాలలోని అంతర్గత విభేదాలపై దృష్టి సారించింది. ఈమేరకు సమస్యాత్మక, అత్యంత సమశ్యాత్మక నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తుంది.అసెంబ్లీ ముఖ్యంగా రాజధాని జిల్లా పరిధిలో ఉన్న పల్నాడుపై దృష్టి పెట్టింది. పల్నాడు జిల్లాలో ఉన్న 7 అసెంబ్లీ నియోజవర్గాలలో నెలకొన్న పరిస్థితులు, నేతల మధ్య ఉన్న అభిప్రాయ బేదాలు, అవి ఎందుకు వచ్చాయి, ఎవరి వల్ల వచ్చాయి, తప్పు ఎవరిది అనే కోణంలో ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పరిణామాల కారణంగా పార్టీ ఏ మేరకు దెబ్బతిన్నది..అనే అంశాలపై కూడా ఆరా తీసినట్లు తెలుసోంది. జరిగిన నష్టం..జరిగింది. ఇక నుంచి ఏం చేయాలి అన్న కోణంలో అధిష్టానం చికిత్స మొదలు పెట్టింది. అనేక అంశాలపై అభిప్రాయ బేధాలు ఉన్న నేపథ్యంలో వారిని ఏ విధంగా సముదాయించాలన్న విషయంలో మిగతా 3వ పేజీలో

## ఘనంగా నంబూరు కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ యువ నాయకులు నంబూరు కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గుంటూరులోని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు కార్యాలయంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో క్రోసూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. నంబూరు కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని పేదలకు దుస్తులు, స్వీట్స్ పంపిణీ చేశారు.

## సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించిన " కన్నా"



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి రూరల్ మండలంలోని కంటెపూడి, కట్టా వారి పాలెం గ్రామాల్లో "బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారంటీ" కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి "మినీ మేనిఫెస్టోలోని" "సూపర్ సిక్స్" పథకాల గురించి ప్రజలకు వివరించి వాటికి సంబంధించిన ప్రమాణ పత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు విజయం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఘన విజయాన్ని చేకూర్చి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, కంటెపూడి, కట్టవారి పాలెం గ్రామల, నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగరమాత ఆలయంలో భక్తుల ప్రార్ధనలు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: విజయపురిసౌత్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసెఫ్ బాల సాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవరూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి,విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు.ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.దైవ సందేశాన్ని పాటించి సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు పొందాలని చెప్పారు. అనంతరం దివ్యబలి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.తేరు ప్రదక్షిణ లో భక్తులు భారీగా పాల్గొన్నారు.

# కొండవీడు చారిత్రక సమాచార ప్రాంగణం ఏర్పాటు




యడ్లపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యాటక కేంద్రమైన కొండవీడులో చారిత్రక మరియు సాంస్కృతిక సమాచారాన్ని తెలియజేస్తూ ఒక పెద్ద గ్యాలరీని ఏర్పాటు చేయటం జరిగిందని కొండవీడు కోట అభివృద్ధి కన్వీనర్ కల్లి శివారెడ్డి తెలిపారు. ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్యాలరీలో ముఖ్యంగా క్రీస్తు శకం 13వ శతాబ్దం నుంచి20వ శతాబ్దం వరకు జరిగిన చారిత్రక పరిణామాలను వివరిస్తూ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరియు క్రీ.శ.1325 నుంచి 1424 సంవత్సరం వరకు కొండవీడును రెడ్డి రాజులు రాజధానిగా చేసుకుని పరిపాలించారని,మొదట అద్దంకి కిని రాజధానిగా చేసుకుని రాజ్యపాలన ప్రారంభించి రెండవ రాజధానిగా కొండవీడును అభివృద్ధి చేసినట్లు చారిత్రక ఆధారాన్ని బట్టి తెలుస్తుందన్నారు.ఈ విషయాలన్నింటిని కూడా క్లుప్తంగా అంటే ప్రోలయ వేమారెడ్డి దగ్గర నుంచి రాచ వేమారెడ్డి వరకు ఆరుగురు రాజులు రాజధానిగా చేసుకుని కోస్తా ఆంధ్ర ప్రాంతాన్ని పరిపాలించారని,వీరి కాలంలో చోటు చేసుకున్న విశేషాలు, ఘన విజయాలు చెప్పుకోదగిన విషయాల ని, ఏడూ లేదా ఎనిమిది వాక్యాలలో రెండు భాషల్లోనూ అంటే తెలుగు మరియు ఇంగ్లీషులలో రాయడం జరిగిం దన్నారు .ఇది చరిత్ర తెలియని వారికి ,సంస్కృతి పట్ల అవగాహన లేని వారికి తెలియ చెప్పాలని ఒక సదుద్దేశంతో ఈ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. వీటిలో ముఖ్యంగా కొండవీడు కోటకు సంబంధించిన ఫొటో లను మరియు సాంస్కృతిక సమాచా రానికి సంబంధించి ఆ రోజున ఉన్న ప్రముఖ కవులైన కవి సార్వభౌమ శ్రీనా ధుడు, తెలుగు కవిత్రయంలో ఒకడైన ఎర్ర ప్రగడ గురించి కూడా బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు.ఈ రాజ్యం గురించి తెలిపే ఒక మ్యాపును కూడా ఇక్కడ బోర్డులో చూపించడం జరిగింది అని తెలిపారు .అదేవిధంగా కొండవీడు ఘాట్ రోడ్డు మరియు కొండవీడు నగర వనానికి సంబంధించిన బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ సమాచారాన్ని పర్యాటకు లకు అందజేయాలని ఉద్దేశంతో మొత్తం 17 బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఘాట్ రోడ్డు ప్రారంభంలో క్రింద గృహరాజు సౌధము మరియు జడ్డిగాల బావిని గురించి ఒక బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# దళితులపై దాడులను ఖండిస్తూ నిరసన..!!




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ... నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణ తాలూకా సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన ప్రదర్శన చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బందారు నాగరాజు, రాజుపాలెం, ముప్పాళ్ళ, నకరికల్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శనగ పూల వెంకయ్య, కందుల జార్జి, కనుమూరి దానియేలు, పల్నాడు జిల్లా పార్లమెంట్ కార్యదర్శి అకాళ్ల ప్రభుదాస్, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బొజ్జ కాంతారావు, వర్ల శ్రీను, మాజీ కౌన్సిలర్ బలిజేపల్లి సురేష్, నాయకులు ఏకుల రాజశేఖర్, కూచిపూడి అచ్యుత రాజ్, జంగాల శ్రీనివాసరావు, కోట జోసెఫ్, ఎల్ రవి, పల్లె మార్క్ రాజ్, చిలకా చంటి, ఎల్లటూరి యోహాన్, దార్ల ముసలయ్య, వాసా వెంకటేశ్వర్లు, మురికిపూడి కరుణాకారాలు, చిలుక జీవ్వం, సిద్దెల సందీప్, చిలుకా శ్యామ్, చింతపల్లి అజయ్, గుజ్జర్ల పూడి చంద్రకాంత్, చిలకా నరేష్, తాళ్లూరి కుమార్, బందారు ఏలియా, వెలశేల వెంకట్రావు, బొలమాల ఏడుకొండలు, జోజి, పార్టీ కార్యకర్తలు దళిత నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



యడ్లపాడు,మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన యడ్లపాడులోని లూదరన్ ఉన్నత పాఠశాలలో గల 87 నుండి 95వరకు గల పోలింగ్‌స్టేషన్‌లను చిలకలూరిపేట నియోజకవర్గం ఎన్నికల అధికారి వసంతబాబు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ క్యాంప్‌లో భాగంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో భాగంగా బూత్ లెవెల్ అధికారులను అడిగి స్పెషల్ క్యాంపు వివరాలను తెలుసుకుని మరింత బాగా పనిచేసి ఎన్నికల విధులపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి ఓటర్లకు, ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి తోపాటుగా మండలరెవెన్యూ ఇన్స్పెక్టర్, ఎన్నికల సూపరైజర్లు సంబంధిత బిఎల్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటును పరిశీలించుకోవాలి



ఈపూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును కాపాడుకొని ఓటు హక్కు వినియోగించుకోవడం తమ హక్కు అని తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి రావర్లు జగ్గారావు అన్నారు.మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో ఆదివారం డిఎల్ఓ లతో కలిసి ఆయన ఓట్లను పరిశీలించారు. పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమంగా ఓట్లు తొలగింపు పక్కనే మొదలైందని, వైసీపీ నాయకులు ఫాం 7 లు పెట్టి ఓట్లు తొలగిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. మండలంలో 2000 ఓట్లు తొలగించడానికి అలాగే నియోజకవర్గంలో 8000 ఓట్లు తొలగించుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇది చాలా అప్రజాస్వామ్య మన్నారు. గ్రామాల్లో ఓట్ల దొంగలు ఉన్నారని ఓటర్లు ఎప్పటికప్పుడు తమ ఓట్లను ఓటర్ లిస్ట్ నుంచి పరిశీలించుకోవాలని ఆయన తెలియజేశారు. ముప్పాళ్ళ నుంచి గతంలో తెలుగుదేశం నాయకులు 65 ఓట్లకు ఫామ్ 6 ఇవ్వగా, వెనుక పెట్టిన వైసీపీ ఓట్లు వచ్చాయని మా ఓట్లు ఎందుకు రాలేదని అధికారులను ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ స్థాయిలో ఒక్క ఓటు తీసేసిన పూర్తి బాధ్యత ఎమ్మెల్యే దేనిని ఆయన అన్నారు. ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి తెచ్చి ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

# గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కు ఘన సన్మానం..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణమండపంలో గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా విజయాన్ని సాధించిన కె.వి.కె.సురేష్ కు పలు సంఘాల అధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం చేశారు. పట్టణ ఆవోపా అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ సభకు అధ్యక్షులుగా జమిలి రాధాకృష్ణమూర్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆర్య వైశ్యుడు గెలవటం వీరికి అన్ని వర్గాల్లో ఉండే ఆదరణకు మంచి ఉదాహరణ అని టి. డి.పి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు అన్నారు. చలివేంద్ర సంఘము అధ్యక్షులు శింగరి మదుసుధనరావు మాట్లాడుతూ ప్రోఫిషనల్స్ మరిముఖ్యంగా న్యాయవా దులు మేము ఉన్నాము అనే బరోసా బాధితుల్లో నింపాలి అని అన్నారు. మరో సీనియర్ న్యాయవాది చలువాది చిన సత్యనారయణ మాట్లాడుతూ ఆర్య వైశ్య సామాజిక వర్గంలో నానాటికీ న్యాయవాదుల సంఖ్య పెరగటం శుభ పరిణామం అని అన్నారు. మారుతున్న కాలానికి అనుగు ణంగా పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని బాగా యువ న్యాయ వాదులు రాణించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వై శ్య సంఘము అధ్యక్షులు ఆత్మకూరి హరేరామ చెంచ య్య, మోట మర్రి చందు, జవ్వాజి రామ మోహన రావు, పెరుమాళ్ళ లక్ష్మి శివన్నా రయణ, మాదా నాగ రమేష్, పోతుగంటి రామకోటేశ్వరరావు, కొత్తూరి విశ్వేశ్వ రరావు, మద్ది వెంకటేశ్వరరావు, నోముల వెంకట రమణ, కనమర్లపూడి సుబ్బా రావు, కాపుగంటి రత్తయ్య, బచ్చు కొం డలు ,కొత్త లక్ష్మయ్య, త్రిపురమల్లు వెంకటేశ్వర్లు, పోతుగంటి నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలుగూరి శరత్ బాబు హైద్రాబాద్ లో ఉన్నా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారాన్ని అందిం చిన సందర్భంగా ఆయన్ని పలువురు అభినందించారు. యువ న్యాయవాది పొత్తూరి హరీష్ వందన సమర్పణ గావించారు.

## సమస్యల సెగ్మెంట్లపై..
# ఫోకస్ పెట్టిన జగన్!!

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడ సమస్యలేకుండా చూసేందుకు పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జి, ట్రబుల్ షూటర్‌గా పేరున్న సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపి విజయసాయిరెడ్డిని నియమించినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే గడపగడప కార్యక్రమం ద్వారా నేతల ఫర్‌ఫార్మెన్సును తెలుసుకున్న అధిష్టానం,అక్కడ నెలకొన్న వివాదాలు,పార్టీలో నెలకొన్న అంతర్గత రగడపై ఆరా తీసింది. ఇప్పటికే నియోజకవర్గాలలో పార్టీ పరిస్థితిని ఐ ప్యాక్ ద్వారా తెలుసుకున్న అధిష్టానం, అక్కడ విభేదాలను కూడా తెలుసుకున్నట్లు సమాచారం. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ప్రత్యర్థి పార్టీల బలాన్ని,బలహీనతలను పరిగణలోకి తీసుకున్న వైసిపి అధిష్టానం ఎన్నికల లోగా పార్టీని బలోపేతం చేసేందుకు అడుగులు వేయాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలావుండగా, ఎమ్మెల్యేల గ్రాఫ్ పెంచుకోవాలంటే ఒక వైపు గడపగడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే.. మరో వైపు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. అనుకూలత లేని నియోజకవర్గాలలో వారిని కొనసాగించిడం కుదరదని తేల్చి చెప్పిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు దిశ మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

**అందరిని కలుపుకుని పోవాల్సిందే..:**

తప్పు ఎవరిదైనప్పటికీ రానున్న ఎన్నికల్లో క్రియాశీలంగా వ్యవహరించే విధంగా అందరిని కలుపుకుని పోవాలన్న సంకేతాలను అధిష్టానం సూచించిన నేపథ్యంమే కాకుండా పార్టీ కూడా మళ్ళీ అధికారంలోకి వస్తే వారికి సముచిత స్థానం ఇవ్వాలన్న భావనకు వచ్చినట్లు సమాచారం అందుతోంది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఈ సమస్య ఉన్నట్లు ఐ ప్యాక్ నిర్ధారించినట్లు తెలుసోంది. ముఖ్యంగా వినుకొండలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, నర్సరావుపేటలో కొందరు సీనియర్లు, ఎమ్మెల్యే గోపిరెడ్డి మధ్య, చిలకలూరిపేటలో ఎంపి కృష్ణదేవరాయలు, మంత్రి విడదల రజని, సత్తెనపల్లిలో చిట్టా విజయ భాస్కరరెడ్డి, మంత్రి అంబటి రాంబాబు, గురజాలలో కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మధ్య అభిప్రాయ బేధాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న అవి పార్టీని అస్థిర పరిచే విధంగా లేవని పార్టీ అధిష్టానం గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఈ నియోజకవర్గాలకు సంబంధించిన అన్నీ వివరాలను ఐ ప్యాక్ టీం ద్వారా తెలుసుకున్న అధిష్టానం ఇప్పటికే కాయకల్ప చికిత్స చేసినట్లు సమాచారం.

**జనసేన, టిడిపి కలయికతో ఇబ్బందులపై ఆరా..:**

జనసేన,టిడిపి కలయిక నేపథ్యంలో మారనున్న రాజకీయ సమీకరణాన్ని పరిగణలోకి తీసుకుని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే రెండింటి కలయిక కారణంగా గురజాల, మార్పాలన్న నిర్ణయంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాలలో వైసిపి అధిష్టానం మార్పులు చేయవచ్చన్న సంకేతాలు అందుతున్నాయి. పెదకూరపాడు, సత్తెనపల్లి నర్సరావుపేట నియోజకవర్గాలలో వ్యూహాన్ని మార్చాలన్న నిర్ణయంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాలలో వైసిపి అధిష్టానం మార్పులు చేయవచ్చన్న సంకేతాలు అందుతున్నాయి.

**ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా సెగ్మెంట్లు బలోపేతం:**

2024 ఎన్నికల నోటిఫికేషన్ మార్చిలో వచ్చే అవకాశం ఉందని సమాచారం అందుతోన్న నేపథ్యంలో అసెంబ్లీ సెగ్మెంట్లను బలోపేతం చేయడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని అధిష్టానం దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం అందుతోంది. ఈ లోగా నియోజవర్గంలోని అన్ని సమస్యలను పరిగణలోకి తీసుకుని ఎక్కడ ఏమి చేస్తే విభేదాలు సమసి పోతాయో తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని కూడా సూచించినట్లు తెలుసోంది. పార్టీకి చేటు తెచ్చేవారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని కూడా అధిష్టానం సూచించినట్లు తెలుసుంది.మొత్తం మీద వైసిపి అధిష్టానం పల్నాడులోని ఏడు నియోజకవర్గాలలో ఉన్న సమస్యలపై ఫోకస్ పెట్టినట్లుగా తెలుసోంది.

## ఓట్ల నమోదు ప్రక్రియలో అక్రమాలు జరిగితే సహించేది లేదు : జనసేన

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమీషన్ స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా జరుగుతున్న ఓట్ల ప్రక్రియను ఆదివారం జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పరిశీలించారు. 18 , 22 డివిజన్లకు సంబంధించిన పోలింగ్ బూతులలో విధులు నిర్వహిస్తున్న బీ యల్ ఓ లను కలిసి ఓట్ల నమోదు , మార్పులు ,చేర్పులు ఏ విధంగా జరుగుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓట్ల నమోదులో ప్రజలకు ఉన్నటువంటి సందేహాలను తీర్చాల్సిన బాధ్యత బీయల్ ఓ లపై ఉందన్నారు. ఓట్ల ప్రక్రియలో వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎక్కడా కూడా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా బీ యల్ ఓ లు విధులు నిర్వహించాలని కోరారు. ఓట్ల జాబితా రూపకల్పనలో ఎలాంటి అక్రమాలు జరిగినా సహించేది లేదన్నారు. ఈ క్రమంలో బీ యల్ ఓ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు అధికారులు లొంగకుండా ప్రజాస్వామ్య వ్యవస్థకు ఊపిరిలాంటి ఓట్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన వారిలో 22 వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ , వడ్డె సుబ్బారావు, బాలకృష్ణ, టీడీపీ నాయకులు చింతకాయల సాయి, చంద్రబాబు , మల్లి ,జిలాని తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇంజనీరింగ్ ప్రత్యేక దశ అడ్మిషన్ల ప్రక్రియ

- ఏపిఈఏపిసెట్ - 2023 కన్వీనర్ చదలవాడ నాగరాణి
- ప్రత్యేక రౌండ్ ప్రవేశాలకు ప్రభుత్వ పథకాల వర్తింపు
- తొలి, తుది, స్పాట్ అడ్మిషన్లలో సీట్లు పొందలేని వారికి సదవకాశంలి
- నూతనంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేదు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఇంజనీరింగ్ ప్రత్యేక దశ అడ్మిషన్ల ప్రక్రియను నవంబరు ఆరవ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఎపిఈఎపిసెట్ కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఉన్నత విద్యామండలి జారీ చేసిన జీవో నెం.179ను అనుసరించి ఏపీఈఈసెట్-2023 లో అర్హత సాధించిన అభ్యర్థులు కోసం దీనిని నిర్దేశించామన్నారు. తొలి, మలి దశతో పాటు స్పాట్ అడ్మిషన్లు ఇప్పటికే ముగిసాయని, కేవలం ఈ సంవత్సరాలనికి మాత్రమే వర్తించేలా ఈ ప్రత్యేక కౌన్సిలింగ్ ను చేపడుతున్నామని పేర్కొన్నారు. తొలి, మలి దశ కౌన్సిలింగ్, స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశం పొందలేని విద్యార్థులు ఈ ప్రత్యేక దశ కౌన్సిలింగ్ కు అర్హత కలిగి ఉంటారన్నారు. అయితే ఇప్పటికే ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని మాత్రమే ఈ ప్రత్యేక దశలో ఐచ్చికాల నమోదుకు అవకాశం ఉంటుదని, కొత్తగా రిజిస్ట్రేషన్లకు అవకాశం లేదని నాగరాణి స్పష్టం చేసారు. విద్యార్థుల నుండి భిన్న రూపాలలో వచ్చిన అభ్యర్థనల ఫలితంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రత్యేక కౌన్సిలింగ్ కు అనుమతి ఇచ్చారని, మరో వైపు విద్యా శాఖ మంత్రి బొత్సా సత్యన్నారాయణ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈవిషయంలో ప్రత్యేక చొరవ చూపారని నాగరాణి పేర్కొన్నారు. ప్రత్యేక రౌండ్ లో చేసిన ప్రవేశాలకు కూడా కన్వీనర్ కోటాతో సమానంగా ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు అనుమతి ఉందని కన్వీనర్ వివరించారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల లోని బీఈ/బీటెక్ కోర్సుల్లో ఖాళీలను అనుసరించి, నిబంధనల మేరకు ప్రవేశం కల్పిస్తామన్నారు. శనివారం నోటిఫికేషన్ జారీ చేయగా, నవంబరు 6, 7 తేదీలలో రెండు రోజుల పాటు ఐచ్చికాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. నవంబరు 8వ తేదీ ఆప్షన్ల నమోదు, మార్పుకు అనుమతి ఉంటుందని తెలిపారు. నవంబరు పదిన సీట్ల కేటాయింపు జరుగుతుందని, సీట్లు కేటాయించిన కళాశాలలో నవంబరు 11 నుండి 13 వరకు విద్యార్థులు వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉందని ఎపిఈఎపిసెట్ కన్వీనర్, సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# స్పెషల్ క్యాంపెయిన్‌లో అందే ఓటర్ల ఫారాలను తక్షణమే పరిష్కరించాలి

**నగర ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్ ఆదేశం**

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఓటర్ల ముసాయిదా జాబితాపై స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో అందే ఫారాలను వెంటనే పరిష్కరించేలా బిఎల్ఓలు శ్రద్ధ చూపాలని నగర కమిషనర్ (ఇంచార్జి) పివికె భాస్కర్ ఆదేశించారు. ఆదివారం నగరంలోని బిఆర్ స్టేడియం, అంజుమన్ స్కూల్, పాత గుంటూరులోని పలు పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ని ఏఈఆర్ఓలు, సూపర్వైజరి అధికారులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్(ఇంచార్జి) తొలుత ఆయా పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓల హాజరు పరిశీలించి, శనివారం అందిన ఫారాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బూత్ లకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్




మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని 532 పోలింగ్ బూత్ ల్లో శని,ఆదివారాల్లో (ఈ నెల 4,5 తేదీలు) ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ జరుగుతాయన్నారు. క్యాంప్ ల్లో ప్రజల నుండి నూతన ఓటు కై దరఖాస్తులు, ఓటర్ కార్డ్ లో చిరునామా, పేరు, పుట్టిన తేది తదితర మార్పుల కై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను క్రమ పద్దతిలో రికార్డ్ చేసి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా ఉండే వారి పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ఓటు పై ఏమైనా అభ్యంతరాలు ఉన్నా క్యాంప్ డేస్ ల్లో బిఎల్ఓల దగ్గర ఉన్న ఓటర్ల లిస్టుని పరిశీలించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు అదనపు కమిషనర్ (ఇంచార్జి) సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య,సూపర్వైజరి అధికారులు పాల్గొన్నారు.

## శారీరక దృత్వాన్ని కలిగించేవే క్రీడలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలని తెలిపారు. ఇప్పుడున్నటు వంటి సమాజంలో రకరకాలైన ఒత్తిడులు ఉన్నాయన్నారు. ఉద్యోగులు పని ఒత్తుడుల నుండి ఉపశమనం పొందేందుకు వ్యాయామం అనేది చక్కని సాధనమన్నారు. ఈ రోజు ఆఫీసర్స్ క్లబ్ లోని షెటిల్ కోర్టు పునర్నిర్మాణము ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. మంచి వసతులుంటే ఏదో ఒక రోజున మనం వాటిని వినియోగించుకునే అవకాశం వుంటుందన్నారు. ఆఫీసర్స్ క్లబ్ మరింత అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విప్ మరియు శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు నడి బొడ్డున వున్న ఆఫీసర్స్ క్లబ్ లో షటిల్ కోర్టును పునర్నిర్మించుకోవడం ఆనందంగా వుందన్నారు. ఉద్యోగులు తమ పని ఒత్తిడుల నుండి ఉప శమనం పొందేందుకు వ్యాయామంతో పాటు ఏదో ఒక స్పోర్ట్ ఆడటం వల్ల చక్కని ఫలితాలు వుంటాయన్నారు. షటిల్ కోర్టు ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ పి. శామ్యూల్ జొనాథన్ షెటిల్ బ్యాడ్మింటన్ కొద్ది సేపు ఆడారు. ఇటీవల జరిగిన నేషనల్ గేమ్స్‌లో జావలిన్ త్రోలో కాంస్య పతకం సాధించిన గుంటూరు కు చెందిన కే. రష్మీని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి సత్కరించడం జరిగింది.

# జగన్ సీఎంగా కొనసాగడం చారిత్రక అవసరం

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులేనని, నాయకత్వం ఏ ఒక్కరి సొత్తూ కాదని లేళ్ళ అప్పిరెడ్డి తేల్చి చెప్పారు. దీన్ని నిరూపించడానికే ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో సామాజిక విప్లవం సృష్టించారని తెలిపారు. ఒక నూతన నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ అణగారిన వర్గాలను ఓన్ చేసుకున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్ అని కొనియాడారు. అట్టడుగు వర్గాలతో పాటు అగ్రవర్ణాలలోని పేదల అభ్యున్నతికి సైతం ప్రత్యేక పథకాలు మాత్రమే సరిపోవని.. విద్యతోనే వారి జీవితాల్లో సంపూర్ణ వెలుగులు విరబూస్తాయన్న విశ్వాసంతో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను ఇంగ్లీషు మీడియంలో ఉచితంగా అందిస్తున్న ముందు చూపు గల ముఖ్యమంత్రిగా ఆయనను అభివర్ణించారు. తమ సాధికారత కోసం ఎంతో చేస్తున్నారు కనుకనే ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సామాజిక సాధికార యాత్రకు భారీగా తరలి రావడం ద్వారా బహుజనులంతా బహిరంగంగా ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతాపూర్వక మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో క్రమశిక్షణ గల వైసీపీ శ్రేణుల్లా మనం చేయవలసింది ఒక్కటేనన్నారు. దేశంలోనే మరే ఇతర ముఖ్యమంత్రి కనీసం కలలో కూడా సాహసించని విధంగా నా వలన.. నా ప్రభుత్వం వలన మంచి జరిగిందని భావిస్తేనే మాకు మళ్ళీ ఓటేయండని ధైర్యంగా ప్రజలకు పిలుపిచ్చిన మన నాయకుడు వైయస్ జగన్ మాటలనే స్ఫూర్తిగా తీసుకుని గడప గడపకు తిరిగి ప్రయోజనం చేకూరితేనే ఓటేయండని అడగడమే మన తక్షణ కర్తవ్యమని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పార్టీ నేతలను కార్యోన్ముఖులను చేశారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ, వైసీపీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ప్రగతి బాట పట్టినట్లు చెప్పారు. తెలుగుదేశం హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో కునారిల్లుతుండేదని తెలిపారు. తన నియోజకవర్గంలో 150 కోట్లతో అధ్వాన్నమైన రోడ్లు, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచినట్లు చెప్పారు. ఇంకా బోలెడన్ని ప్రగతి పనులు నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో జోరుగా సాగుతున్నట్లు ఆయన వివరించారు. అభివృద్ధి విషయంలో టీడీపీ నేతలు చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలుగా ఆయన కొట్టి పడేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అట్టడుగున ఉన్న మన రాష్ట్ర జీడీపీ వృద్ధిరేటు, జగన్ హయాంలో దేశంలోనే ప్రథమ స్థానానికి చేరుకోవడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇది స్వయంగా రిజర్వ్ బ్యాంక్ చెప్పిన సత్యమని తెలిపారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు మనమంతా కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, క్లస్టర్ – 3 అధ్యక్షుడు బత్తుల దేవానంద్, క్లస్టర్ – 5 అధ్యక్షుడు బైరెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు మార్కెట్ బాబు, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), మాజీ కార్పొరేటర్ ఉడతా కృష్ణ, నేతలు కరుణాకర్ రెడ్డి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల తెలుగుదేశం విస్తృతస్థాయి సమావేశం



యడ్లపాడు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన యడ్లపాడులో నేటి సాయంత్రం 4 గంటలకు స్థానిక పార్టీ నాయకులు రవీంద్రబాబు ఇంటి వద్ద మండలవిస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.దీనిలో బాగంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మరియు ఓటర్ వెరిఫికేషన్ గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ముఖ్య నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు, గ్రామ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కామినేని సాయిబాబు కోరారు.

## జెండా చెట్టును ప్రారంభించిన ఎమ్మెల్యే పిఆర్కె



మాచర్లటౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని 5వ వార్డు బండల బజార్ కాలనీ నందు 3లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జండా చెట్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వై.యస్.అర్.సి.పి అధ్యక్షులు, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వై.యస్.ఆర్.సి.పి యువజన విభాగం జోనల్ ఇంచార్జి, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి హాజరై జండా చెట్టును ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లో డే వేడుకలు



రెంటచింతల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రెంటచింతలలోని స్థానిక ఫాతిమా విద్యానికేతన్ పాఠశా లలో ఎల్లో డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఫాతిమా మర్రెడ్డి మాట్లాడుతూ బాల బాలికలు ఎల్లో కలర్ దుస్తులు ధరించి ఎన్నో ప్రాముఖ్యత గురించి పాటలు గేయాల ద్వారా ప్రదర్శించారు, పాఠశాల ప్రాంగణమంతా పసుపు రంగు తో కలకల్లాడింది పిల్లలు చేత పసుపు రంగులో చిత్రనామాలు తయారు చేసే ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు స్టెఫీస్టార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీమ కరవుపై కనికరం లేని కఠినాత్ముడు జగన్: ప్రత్తిపాటి



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: సొంత రాయలసీమ ప్రాంతంలో కరవు విలయ తాండవం చేస్తున్నా కనికరం లేని కఠినాత్ముడు జగన్ అని వైకాపా సర్కార్ నిర్వాకాలపై నిప్పులు చెరిగారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. కరవు ప్రాంతాల్లో తెదేపా స్టీరింగ్ కమిటీ రొండోరోజు ఆదివారం పర్యటనలో పాల్గొని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎండిన పంటలు పరిశీలించిన సందర్భములో ప్రత్తిపాటి మాట్లాడారు. జగన్ రెడ్డి నిర్వాకాల వల్ల సీమ ప్రాంతానికి మరింత తీవ్రనష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యమిస్తూ రైతులు, కూలీలను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల అనంతపురానికి చెందిన 13 మంది వలస కూలీలు కర్ణాటకలో మరణించిన ఘటనపై రాష్ట్రమంతా చలించినా, జగన్‌లో కనీస చలనం లేక పోయిందన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో కొనసాగిన తెలుగుదేశం పార్టీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ తరఫున స్థానిక రైతులను అడిగి వారి కష్ట నష్టాలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. బనగానపల్లె, డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లో కమిటీ సభ్యులు పర్యటించారు. బనగానపల్లి మండలం పాతపాడు, చిన్నరాజుపాలెంలో కరవు వల్ల తీవ్రంగా నష్టపోయిన మొక్కజొన్న చేలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి వెతలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జోలాపురం లో దద్దణాల నీటి ప్రాజెక్టును కూడా సందర్శించారు. డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం జలదుర్గంలో ఎండిన కంది పంటను పరిశీలించారు. అనంతరం కొచ్చెరువులో 500 ఎకరాల సాగునీటి చెరువును పరిశీలించారు. ఈ బృందంలో పత్తిపాటి పుల్లారావుతో పాటు మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమో హన్, కాల్వ శ్రీనివాసులు తదితరులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ పత్తి, మిరప, మొక్కజొన్న, వరి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని.. సీఎం జగన్, వ్యవసాయం, నీటిపారుదల శాఖల మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణా జలాలపై ఆధారపడిన రాయల సీమ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతుల ఇంత దుస్థితి ఎప్పుడూ లేదన్నారు. ఈ కష్టకాలంలో ఉపాధి హామీ ద్వారా స్థానికంగా పనులు కల్పించి వలసల్ని నివారించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై లేదా? అని ప్రశ్నించారు. ఆరుతడి పంటలకు నీరిస్తామని చెప్పి ప్రభుత్వం మాట నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొద్దునిద్ర పోతున్న సీఎం జగన్ కళ్లు తెరిపించడానికే చంద్రబాబు జైలులో ఉన్నప్పుడే ఈ కార్యక్రమాన్ని నిర్ణయించారని తెలిపారు. చంద్రబాబు జైలులో ఉండి కూడా రైతులు, కూలీలు, వలస కూలీల గురించే ఆలోచించేవారన్నారు. జగన్, చంద్ర బాబు మధ్య వ్యత్యాసం ఇదేనన్నారు. కరవు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన తర్వాత చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తామని, రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని వెల్లడించారు. తెదేపా హయాంలో ట్యాంకర్ల ద్వారా పంట పొలాలకు నీటిని సరఫరా చేశామని, రెయిన్‌గన్ల ద్వారా పంటలు కాపాడామని గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో రాయితీలన్నీ జగన్‌రెడ్డి రద్దు చేశారని ఆరోపించారు. వాణిజ్య పంటలకు రూ.50 వేలు, మాగాణి, మొక్కజొన్న లాంటి పంటలకు రూ.30 వేలు పరిహారం ఇవ్వాలని తెదేపా తరఫున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# గణపవరం, పసుమర్రు గ్రామాలకు త్రిశంకు స్వర్గం నుంచి విముక్తి ఎప్పుడు?

**రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ**



నాదెండ్ల, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటి పారిశ్రామిక పల్లెగా పేరుగాంచిన గణపవరం పారిశ్రామికవేత్తలకు, భూస్వాములకు నిలయమైన పసుమర్రు గ్రామాలు , గ్రామ పంచాయతీలుగా ఉన్నాయా? లేక పేటమున్సిపాలిటీలో విలీనమయ్యాయా అనేది తేలక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం రాధాకృష్ణ అన్నారు. 2020 వ సంవత్సరంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కారణంగా ఈ రెండు గ్రామాలు గ్రామపంచాయతీలుగా కానీ మున్సిపల్ వార్డులుగా కానీ గుర్తింపుకు నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో మిగిలిపోవడం దురదృష్టకరమని రాధాకృష్ణ పేర్కొన్నారు. చిలకలూరిపేట పట్టణం ద్వారా పురపాలక సంఘానికి ఎంత ఆదాయం వస్తుందో గణపవరం, పసుమర్రు రెండు గ్రామాల ద్వారా అంతే ఆదాయం వస్తుందని ఈ రెండు పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు ఎవరు చేపట్టాలి గ్రామ పంచాయతీనా లేక పురపాలక సంఘమా అనేది తేలక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానంలో పెండింగ్ లో ఉన్న కేసును త్వరితగతన విచారణ పూర్తి చేసి తీర్పును ప్రకటించాలని కోరడంలో ఎందుకు మీన,మేషాలు లెక్కిస్తున్నదని ప్రశ్నించారు. కోట్లాది రూపాయల ఆదాయం ఉండి కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం అంటే అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న సామెతను గుర్తు చేసుకొని రెండు మేజర్ పంచాయతీల ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు. 2020 నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కోసం చేసిన కృషి తీసుకున్న చర్యలు ఏమిటో వివరించాలని డిమాండ్ చేశారు. ఇది ఆయా గ్రామాల ప్రజలు చేసుకున్న దురదృష్టంగా భావించాలా లేక ప్రభుత్వ అసమర్ధతగా భావించాలో తెలియజెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతఐదు సంవత్సరాల కాలంలో ఈ రెండు గ్రామ పంచాయతీల పరిధిలో వసూలు చేసిన పన్నులు ద్వారా వచ్చిన ఆదాయం ఏం చేశారనేది శ్వేత పత్రం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గణపవరం, పసుమర్రు గ్రామపంచాయతీలకు త్రిశంకు స్వర్గం నుంచి విముక్తి కలిగించి ,అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని రెండు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి ఉన్న ఏకైక మార్గం న్యాయస్థానం తీర్పు మీదనే ఆధారపడి ఉన్నందున పాలకులు తక్షణమే న్యాయస్థానాన్ని ఆశ్రయించి పెండింగ్ లో ఉన్న కేసు విచారణ త్వరగా పూర్తి చేయించేలా తగు చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## ఓటర్ల జాబితాలో మార్పులు వేగవంతం చేయాలి: రామచంద్రారెడ్డి



మాచర్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఓటర్ల జాబితా పత్యక్ష పరిశీలనలో ఇంచార్జి రామచం ద్రరెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని 58,59,85 బూత్‌ల జాబితాను పరిశీలించి మార్పులు వేగవంతంగా, నిష్పక్షపాతంగా చేయాలని, ప్రజాస్వామ్యన్నీ కాపాడటంలో ఈ కార్యక్రమము ఆధారంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రెంటచింతల మండల అధ్యక్షుడు రాగి డి ప్రతాప్ బాబు, దొడ్డా శ్రీనివా సరావు, ఆచారి, కోటి, జి.వి. సత్యనారాయణ పాల్గొన్నారు.

## మా స్కూల్ ని పట్టించుకోండి: తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సురేష్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణములోని శ్రీశారదా జిల్లాపరిషత్ హైస్కూల్‌ను పట్టించుకోవాలని తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ ఎడ్ల సురేష్ కోరుతున్నారు. ఈ మేరకు ఆదివారం పాఠశాల ఆవరణలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అలాగే జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్టువివారించారు. విషయంలోకి వెళితే విద్యార్థుల్లో క్రమ శిక్షణ కొరకు, స్కూల్ శ్రేయస్సు కొరకు, నాడు నేడు మెటీరియల్స్ భద్రత కోసం, ఏర్పాటు చేసిన సి.సి. కేమారాలను గత రెండు మాసముల నుండి అపుచేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రతి రోజూ విద్యార్థుల కొట్లాడుకుంటున్నారని , క్రమశిక్షణ పూర్తిగా లేదని, విద్యా బోధన కుంటుపడిందని సురేష్ వివరించారు. ముగ్గురు ఉపాధ్యాయులు అనేక అరాచకాలు చేస్తున్నా, ప్రధానోపాధ్యాయులు, గానీ ఎంఇఓ గానీ పట్టించుకోవడంలేదని వాపోయారు. సంబంధిత ఉన్నత అధికారులు స్కూలును సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా శివారెడ్డి



వినుకొండ, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి జనరల్ బాడీ సమావేశం.2023-26 సం:రానికి నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైనఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ల సమాఖ్య గౌరవ అధ్యక్షుడు పొలిమేర వెంకట రెడ్డి ,కోటప్పకొండ రెడ్ల సత్రం వర్కింగ్ ప్రెసిడెంట్ కంజుల వీరారెడ్డి , సమావేశం ప్రారంభంలో శ్రీ యోగి వేమన డా:వై.యస్.ఆర్ చిత్ర పటాలకు నివాళులుఅర్పించిన సేవా సమితి నాయకులుగడిచిన కార్యవర్గ కాలంలో స్వర్గస్తులయిన గౌరనింగ్ బాడీ మెంబర్స్ సేవా సమితి నాయకులు కీ:శే పడిగపాటి అచ్చిరెడ్డి , కీ:శే శ్రీ మాను కొండ సుబ్బారెడ్డి లకు రెండు నిముషాలు పాటు నిలబడి సంతాపం తెలిపి సమావే శంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి,సంఘం నూతన కమిటీనీ ఏకగ్రవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు గా అరే శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి , కోశాధికారి గా యారం రామిరెడ్డి , ఉపాధ్యక్షులు గా 10 మంది , సంయుక్త కార్యదర్శిలు గా పది మందినీ ఎన్నుకున్నారు, అలాగే గడచిన పాలకవర్గం సమయంలో జరిగిన జమ ఖర్చులు వివరించారు. కార్యక్రమంలో అనేక పెద్దలు రెడ్డి వర్గీయులు పాల్గొన్నా రు . సంఘం గౌరవ అధ్యక్షులు.చిన్నప రెడ్డి పగడాల వెంకట రామి రెడ్డి ఎంపీపీ, మేడం జయరామిరెడ్డి ఎంపీపీ , ములకా రామతులసి రెడ్డి మాజీ ఎంపీపీ,మాజీ యార్డు చైర్మన్ గంథం బాలి రెడ్డి , ఎరుకల రెడ్డి , భాస్కర్ రెడ్డి, సుందర్ రెడ్డి, మునగాల లక్ష్మి రెడ్డి, తుమ్మ రామకృష్ణ రెడ్డి ,కొత్త కృష్ణా రెడీ , కర్నాటి చెన్నకేశవ రెడ్డి,ఇసిరెడ్డి రామిరెడ్డి, ఇంకా అనేక మంది వినుకొండ నియోజక వర్గ రెడ్డి వర్గీయులు పాల్గొన్నారు.

# కరవు ప్రకటన సరే.. నష్టపోయిన రైతులకు తక్షణసాయమేది?: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:
వైకాపా ప్రభుత్వం మొక్కుబడిగా కరవు ప్రకటన చేసిందని.. నష్టపోయిన రైతులకు తక్షణసాయమేదని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. కరవు మండలాల్ని గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం, ఉపశమన చర్యల్లో మాత్రం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తోందని ఆయన మండిపడ్డారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం దుర్భిక్ష పరిస్థితులు నెలకొంటే కేవలం 103 మండలాల్ని కరవు ప్రాంతాలుగా గుర్తించి చేతులు దులిపేసుకున్నారని దుయ్యబట్టారు. అయినా ప్రభుత్వం, అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన కదలడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని? ప్రశ్నించారు. ఈ జాప్యం వల్ల రైతులకు జరుగుతున్న తీవ్ర అన్యాయం, ఊర్లకు ఊర్లే ఖాళీ అవుతున్న వలస వేదనకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. లోటువర్షపాతం, కరవు వస్తుందని తెలిసి కూడా ముందు జాగ్రత్త చర్యలు, ప్రత్యమ్నాయ ప్రణాళికల్ని అమలు చేయడంలో జగన్ సర్కారు వైఫల్యానికి రైతులు, వ్యవసాయ కూలీలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వాపోయారు. ఉన్న కొద్దిపాటి నీటివనరుల్ని కూడా సమర్థంగా వాడుకోవడం చేతగాక పోవడం, నీటి వాటాల్ని పరిరక్షించుకోక పోవడం మరింత ముప్పు పెరిగిందని ప్రత్తిపాటి అన్నారు. కరవుపై మంత్రివర్గంలో చర్చించిన పాపాన పోలేదని.. సీఎం విడిగా అయినా సమీక్షించి రైతులకు భరోసా కల్పించలేకపోయారని దుయ్యబట్టారు. ఈ-క్రాపింగ్, రైతు భరోసా కేంద్రాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. హెలికాప్టర్లలో మీటింగ్‌లకు వెళ్లడం, ఆ తాడేపల్లిలో సేదతీరడం కాక ఒక్కసారి కళ్లు భూమ్మీద పెడితే వాస్తవాలు కనిపిస్తాయన్నారు. సీజన్ ప్రారంభంలో నాసిరకం విత్తనాలతో కొంతమంది రైతులు బలయ్యారని.. ఆరుతడి పంటలకు నీరిస్తామని చెప్పి ప్రభుత్వం మాట నిలబెట్టుకోకుండా రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి మద్యం, మైనింగ్‌లో వచ్చే డబ్బు లెక్కపెట్టుకోవడానికి ఉన్న సమయం కష్టపడి పండించే రైతులు, కూలీలపై ఎందుకు లేదన్నారు. చంద్రబాబు జైలులో ఉండి కూడా రైతులు, కూలీలు, వలస కూలీల గురించే ఆలోచించేవారన్నారు. జగన్, చంద్రబాబు మధ్య వ్యత్యాసం ఇదేనన్నారు.

# ఓటర్ల లిస్టులను సరి చేయండి

## మరణించిన వారి పేరు తొలగించండి ఓటర్ లిస్ట్ తప్పులతడకగా ఉన్నాయి





దాచేపల్లి మేజర్ న్యూస్: ఓటర్ల లిస్టులోని తప్పులను వెంటనే సరి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఆదివారం తంగెడ ముత్యాలంపాడు, బట్రు పాలెం, గ్రామాలపాడు గ్రామాల్లోని ఓటర్ లిస్టులోని తప్పులను వెంటనే సరి చేయాలని బిఎల్ఓల దృష్టి తీసుకువచ్చారు. మరణించిన వారి పేర్లు వెంటనే తొలగించాలని, గ్రామాల్లో లేని వారి పేర్లు కూడా ఉన్నాయని, ఓట్ల బదలాయింపు కూడా జరిగిందని టిడిపి నాయకులు బిఎల్ఓ ల దృష్టికి తీసుకువచ్చారు. చనిపోయిన వారి లిస్టు తొలగించేందుకు ప్రాసెస్ లో ఉందని అధికారులు వారికి చెప్పారు.

ఈ కార్యక్రమంలో క్రమ శిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరావు, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు సత్తెనపల్లి బాలయ్య, టౌన్ కన్వీనర్ అహమ్మద్, మండల కన్వీనర్ చంద్రశేఖర్, రుద్రాల అచ్చారావు, అసన్ అహమ్మద్, భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

# చెస్ పోటీలలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థి ప్రతిభ

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
పట్టణంలోని స్థానిక బి.యస్.ఆర్. కళ్యాణ మండపం నందు వాసవీ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ వారి అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చెస్ పోటీలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి డి.యువశ్రీలక్ష్మీ మొదటి బహుమతి కైవసం చేసుకున్నట్లు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ హనుమంతరావు తెలిపారు.



# 20వవార్డులో భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ"



వినుకొండ మేజర్‌న్యూస్: "భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 20 వార్డులో పాల్గొన్న టిడిపి యువ నాయకులు షేక్ జానీ, ముప్పూరి రాములు, పారేళ్ళ సుబ్రహ్మణ్యం, యువ నాయకులు జానీలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటింటికి రావటం జరిగిందని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండమైన మెజారిటీతో ప్రతి ఒక్క శాసన సభ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయ సున్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పేరుతో ప్రతి బిడ్డ చదువుకునేందుకు రూ.15 వేలు ఇస్తామని ప్రకటించారు. దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.ఆర్టీసీ బస్సులల్లో మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ప్రకటించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా యువగళం కింద ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని, యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని చంద్రబాబు మాట ఇవ్వటం జరిగిందని అన్నారు.రైతు కోసం అన్నదాత కార్యక్రమం తెస్తామని, ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తామని, బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ అందించి, ఇంటింటికి తాగునీరు అందించడమే కాక, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదలను ధనుకుల్ని చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు.

# వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సేవలు అభినందనీయం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించటం సంతోషకరముని 9204ఎ జిల్లా గవర్నర్ ఖ్జయం విజయలక్ష్మి అన్నారు. ఆదివారం పట్టణంలో గవర్నర్ విజిట్ సందర్భంగా అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ లక్షకు పైగా ఉన్న వాసవి క్లబ్ సభ్యుల 10 దేశాలలో కొట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళ అధ్యక్షురాలు మేడా వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమున్నారు. క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవ రావు మాట్లాడుతూ ఉదయం 10గం॥లకు గుంటూరు రోడ్డులో వెల్కం బోర్డుతో ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం బిఎస్ఆర్ కళ్యాణమండపంలో చెస్ పోటీలు నిర్వహించి, పోటీలో గెలుపొందిన వారికి గవర్నర్ చేతుల మీదుగా బహుహుతులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులకు పుస్తకాలు, మహిళలకు చీరెలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పోలిశెట్టి పిచ్చయ్య సహకారంతో సూరె సుజాతకు ఉచితంగా గ్రైండర్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ శివ సంబ్రహ్మణ్యం, ముందద, కిరణ్, దుర్గి ప్రెసిడెంట్ ప్రసాద్, నాగమల్లేశ్వరరావు), చెస్‌లోచ్ కిరణ్, పసుమర్తి సత్యనారాయణ, గుప్తా, వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీది వెంకట నాగేశ్వరావు, జాయింట్ కోశాధికారి చుందూరు సత్యనారాయణ, జెవికెఎస్ ప్రసాద్, పరిటాల ధనలక్ష్మి నేరెళ్ల నాగేశ్వరరావు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, సంఘం సేవకురాలు డా॥ సౌంబేలు శాంతిబాయి, గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, ముప్పవరపు నాగార్జున, ప్రొఫెసర్ భవనారి సత్యనారాయణ, నిడమనూరీ లక్ష్మీ ప్రమీల, తదితరులున్నారు.

# రోడ్లు బాగు చేయండి మహాప్రభో..



దాచేపల్లి మేజర్‌న్యూస్: తీవ్ర గుంతల మాయంగా ఉన్న రోడ్లను బాగు చేయండి మహాప్రభో..అంటూ మండలంలోని తంగేడు గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. సిమెంట్ పరిశ్రమల నుండి సిమెంటు లారీలు విచ్చలవిడిగా వెళ్లడం కారణంగా రోడ్లన్నీ గుంతల మయం అన్నారు.. ఈ గుంతల్లో పడిపోయి చాలామంది ఇబ్బందులు గురయ్యారు అన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారులు కింద పడిపోవడం, కొందరు మృతి చెందడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. రహదారులన్నీ ఇలాగే ఉంటే వాహనాలు తిరగకుండా ఆపివేస్తామని హెచ్చరించారు. ఈ విషయమే ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పందించాలని రహదారులు బాగు చేసే విధంగా ఆదేశించాలని కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకురాలు మాజీ సర్పంచ్ బీరవల్లి భారతీ రెడ్డి, దేవుళ్ళ వీరస్వామి మాజీ ఎంపీటీసీ, మాజీ పోతుల కమలమ్మ వార్డ్ మెంబర్ తదితరులు ఉన్నారు.

## సత్రశాలలో స్వర్శ స్పటిక శివలింగం ఏర్పాటుకు సన్నాహాలు



రెంటచింతల మేజర్‌న్యూస్: ప్రాచీన శైవ క్షేత్రమైన సత్రశాలలోని గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జునుని ఆలయంలో రానున్న కార్తీకమాసంలో స్పర్శ స్ఫటిక శివలింగం ఏర్పాటుకు ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఆలయ గర్భగుడిలో ప్రతిష్ఠించే ఈ స్పర్శ స్ఫటిక శివలింగం తయారీ కేంద్రమైన రాజస్థాన్ లోని జైపూర్ నుంచి ఇక్కడకు వచ్చే మంగళవారం రానున్నదని ఆలయ ట్రస్ట్ బోర్డు వెల్లడించింది. నాలుగు అడుగుల మేర ఎత్తు గల శివలింగం నిర్మాణానికి దాదాపు రూ. 5 వ్యయం అయినట్లు ఆలయ కమిటీ తెలిపింది. శివలింగం ప్రతిష్ఠ సన్నాహాల్లో భాగంగా ఆదివారం సత్రశాలకు విచ్చేసిన జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సత్య నారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డిలకు ఈవో నెమలిరెడ్డి, ఆలయ ఛైర్మన్ బ్రహ్మారెడ్డి, కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రతిష్ఠించే స్పర్శ స్ఫటిక శివలింగం ఏర్పాటుపై అధికారులు స్పందిస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎక్కడా లేని విధంగా సత్రశాలలో ప్రతిష్ఠించే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. రానున్న కార్తిక మాసంలో భక్తుల దర్శనానికి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో గొట్టం భాస్కరరెడ్డి, ఆలయ అర్చకులు చిట్యాల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల సంక్షేమ సంఘం సమావేశం



వినుకొండ మేజర్‌న్యూస్: నియోజకవర్గస్థాయి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ ముఖ్య సమావేశం ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ కళాకారులు షేక్ సత్తార్ హాజరయ్యారు. కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు కుంపటి మహేష్ బాబు అధ్యక్షతన జరుగగా కళాకారులకు గుర్తింపు కార్డుల కొరకు చర్చించి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది.

అనంతరం 5 మండలాల కార్యవర్గ సభ్యుల నియామకం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు దృశ్యాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ట్రెజరర్ చెన్నుపల్లి గోవింద్, పేర్నిపోగు ఎజ్రా, సురాబత్తిని వెంకటేశ్వర్లు నియోజకవర్గము లోని కళాకారులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు వస్తున్నాయి అంటే...

# వీర్లగుడి గుర్తొస్తుందా సార్

**డిసెంబర్ నెలలో పల్నాటి విరరాధన ఉత్సవాలు - పల్నాటి చరిత్ర ఎంతో ఘనం.. అభివృద్ధి సూన్యం**

**వసతులు, మంచినీరు లేక ప్రతియేటా ఆచారవంతుల ఇబ్బందులు**

**ఎడారిని తలపిస్తున్న కారంపూడి వీర్లగుడి ప్రాంతం**

**ఉత్సవాల సమయంలో తప్ప మిగితా సమయంలో కన్నెత్తిచూడని పంచాయతీ అధికారులు, దేవాదాయశాఖ**



కారంపూడి, మేజర్‌న్యూస్: పౌరుషాల పురిటిగడ్డ పలనాటి సీమ నాటి రణక్షేత్రమే నేటి కార్యమపూడి దాయాదుల పోరులో భాగంగా మహాభారతాన్ని తలపించేదే ఈ పల్నాటి చరిత్ర ఆంధ్ర కురుక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన పలనాటి యుద్ధం తెలుగు చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. ఈ ప్రాంతంలో పల్లవులు నివసించారు అందువలనే ఒకప్పటి పల్లవనాడుని నేడు పల్నాడు గా పిలవబడుతుంది. వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు ప్రపంచంలో రోమ్ దేశంలో చేపట్టగా రెండవది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో పల్నాడు జిల్లలోని నాటి కార్యమపూడి నేటి కారంపూడిలో జరుగుతాయి. 11వ శతాబ్దంలో కార్యమపూడిలో పలనాటి యుద్ధం జరిగింది అని చరిత్ర చెపుతుంది. బ్రహ్మనాయుడు, నాయకురాలు నాగమ్మలకు మధ్య ఆధిపత్య పోరులో భాగమే ఈ పలనాటి యుద్ధం. కార్తీక పౌర్ణమి రోజున పోతురాజుకు పడిగం కట్టి ప్రతి ఏటా కార్తీక అమావాస్య రోజు పలనాటి ఉత్సవాలు కారంపూడిలో ప్రారంభమై ఐదు రోజుల పాటు ఎంతో ఘనంగా జరుగుతాయి. కార్తీక అమావాస్య రోజునే పలనాటి వీరారాధన ఉత్సవాలు ఎందుకు ప్రారంభం అవుతాయి అంటే పలనాటి యుద్ధ సమయంలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు కారంపూడి లోని నాగులేరు ప్రక్కనే గల రణక్షేత్రంలో యుద్ధం జరిగినట్లు చరిత్ర చెపుతుంది. ఆ యుద్ధంలో అమరులైన వీరులను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కారంపూడిలో వీరుల దేవాలయాన్ని ఔరంగజెబ్ పాలనలో జఫార్, ఫారిద్ అనే సైన్యధిపతులు నిర్మించారని చరిత్ర చెపుతుంది. అలాంటి ఎంతో ఘనచరిత్ర గల వీరుల దేవాలయం అభివృద్ధికి అమడదూరంలో ఉందని చెప్పవచ్చు. వీరారాధన ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల లో అనేక ప్రాంతాలలో నివసిస్తున్న వీరాచారవంతులు కచ్చితంగా కారంపూడి ఉత్సవాలలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు.

ఈ ఉత్సవాలు పిడుగు వంశం వారి ఆధ్వర్యంలో ప్రతి యేటా ఘనంగా జరుగుతాయి. ఉత్సవాల బాధ్యతను పిడుగు వంశం వారికీ స్వయంగా బ్రహ్మనాయుడు ఏ అప్పచెప్పినట్లు చరిత్ర చెపుతుంది. పలనాటి చరిత్రకు ఎంతో విశిష్టత ఉన్నప్పటికీ ఉత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు లేక ఆలయప్రాంగణంలో బండల మీద లేదా కారంపూడి లోని వివిధ పాఠశాలలలో వసతులు ఏర్పాటు చేసుకోవలసిన పరిస్థితి కనపడుతుంది. వీర్ల గుడి ప్రాంగణంలో చరిత్ర చిహ్నాలు కూడా చెదిరిపోయే ప్రమాదం ఉంది తిరునాళ్ల సమయంలో మహిళలు ఇబ్బందులు చెప్పలేనివి కనీసం వారి కోసం తూతూ మంత్రంగా స్నాన ఘట్టలు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ఉత్సవాల సమయంలో చేతులు దులుపుకుంటారు. వీర్లగుడి ప్రాంతం ఎడారిని తలపిస్తుంది పిచ్చి చెట్లతో ఆ ప్రాంతమంతా అధ్వానంగా కనిపిస్తుంది దేవాలయం చుట్టూ వీరారాధన ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో కనీసం పారిశుధ్య పనులు కూడా చేపట్టని పరిస్థితి. వీర్ల దేవాలయంలో కనీసం నీటి వసతులు కూడా కరువాయ్యాయని చెప్పవచ్చు. మహిళల కోసం స్నానాలు తరువాత బట్టలు మార్చుకునేందుకు రెండు గదులను దివంగత నేత వైయస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో మహిళల కోసం నిర్మించారు. ఉత్సవాల సమయంలో తప్ప ఎప్పుడు ఆ గదులు తాళాలు వేసే ఉంటాయి తప్ప భక్తులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు అన్నా ప్రచారం వినబడుతుంది. దేవాలయ ప్రాంగణం ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో అంధకారంగా ఉంటుంది పలనాటి చరిత్రను చాటిచెప్పే కారంపూడిలోని వీర్ల దేవాలయ అభివృద్ధిని పట్టించుకునే నాధులే కరువయ్యారని చెప్పవచ్చు. గత ఏడాది జరిగిన ఉత్సవాలకు మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి పలనాటి ఉత్సవాల ముఖ్యంగా చాపకుడు కార్యక్రమనికి జిల్లా పరిషత్ సభ్యులు అభ్యర్థన మేరకు జిల్లా పరిషత్ నుండి రెండు లక్షల నిధులు మంజూరు చేయించారు. పలనాటి ఉత్సవాలలో అతి ప్రధానమైనది మూడవ రోజు మందపోరు కార్యక్రమంలో భాగంగా అలనాడు బ్రహ్మనాయుడు కులమతాలకు అతీతంగా చేపట్టిన చాపకుడు కార్యక్రమన్ని ఇప్పటికి నిర్వహిస్తూనే ఉంటారు. ఈ చాపకుడు కార్యక్రమనికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ఆర్థిక సహాయాన్ని అందించి ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఈసారి జరిగే ఉత్సవాలకు ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి , ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు లు ప్రత్యేక శ్రద్ద వహించి పలనాటి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నుండి 50 లక్షల నిధులు మంజూరు చేయించాలని వీరాచారవంతులు కోరుతున్నారు.

ఇదిఇలా ఉండగా ఉత్సవాల సమయంలో తప్ప మిగిలిన సమయంలో కనీసం కన్నెత్తి చూడరు అధికారులు ఇప్పటికైనా పలనాటి ఉత్సవాలకు సమయం దెగ్గర పడుతుండ టంతో ముఖ్యంగా పంచాయతీ, రెవిన్యూ, దేవాదాయ, విద్యుత్, నీటిపారుదలశాఖ, ఎన్ఎస్పి అధికారులు మండలస్థాయి అధికారులైనా తహసీల్దార్, ఎంపిడిఓ లు పలనాటి ఉత్సవాల పై ఇప్పటి నుండే ప్రత్యేక ద్రుష్టి పెట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఉత్సవాలకు వచ్చే భక్తులకు కనీస సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని పలనాటి వీరాచారావంతులు అధికారులను కోరుతున్నారు.

## బడుగులకు రాజ్యాధికారం తెలుగుదేశంతోనే సాధ్యం: కుర్రి శివారెడ్డి

వెల్దుర్తి, మేజర్ న్యూస్: సామాజిక సాధికార యాత్ర తో ప్రజలను వైఎస్‌ఆర్సిపి నాయకులు మరొకసారి మోసం చేస్తున్నారని, ఎన్టీఆర్ అధికారం లోకి వచ్చిన తరువాతనే ఎస్టీ,ఎస్సీ,బీసీ లకు రిజర్వేషన్లు పెట్టి వారికి రాజకీయంగా అందలం ఎక్కించడం జరిగిందని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎంసీ బాలయోగి, ఎర్రంనాయుడు, ప్రతిభా భారతి లాంటి ఎంతోమంది నాయకులను ఉన్నత స్థానాలలో కూర్చోబెట్టి టిడిపి గౌరవించిందన్నారు. నాలుగన్నరేళ్ల వైసీపీ ప్రభుత్వం లో ఎస్సీ,ఎస్టీ,బీసీ లను ఓటు బ్యాంకు గా చూసిందే తప్ప వారికి ఎలాంటి మేలు చేయలేదని దుయ్యబట్టారు. బీసీలకు సంబంధించిన 56 కార్పొరేషన్లు పెట్టిన జగన్మోహన్‌రెడ్డి వాటికి నయాపైసా నిధులు కేటాయించ కుండా బీసీలను మోసం చేశారని,దానితోపాటుగా ఎస్సీ,ఎస్టీలకు సంబందించి తెలుగుదేశం ప్రభుత్వంలో కల్పించిన అన్ని పథకాలను నిర్వీర్యం చేసారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రం లో ఉన్నత పదవులు అన్నీ జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి ఇచ్చి ప్రాధాన్యత లేని పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు కేటాయించడం సామాజిక న్యాయమా అని శివారెడ్డి ఎద్దేవా చేశారు. నిన్న జరిగిన సామాజిక సాధికార యాత్రలో తెలుగుదేశం పార్టీ జెండాను తొలగించమని ఆదేశాలు ఇచ్చిన అధికారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలన్నారు. వైసీపీ నేతల దౌర్జన్యం మాచర్ల నియోజకవర్గంలో పూర్తిగా మితిమీరిపోయిందని తెలుగుదేశం పార్టీ జెండాలను, పార్టీ ఇంచార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డిని చూసి భయపడే పరిస్థితికి దిగజారడం బాధాకరం. అధికారం మదంతో వ్యవరిస్తున్న వైసీపీ నేతలకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. అధికార పార్టీ నేతలకు వంత పాడుతూ, వారి అడుగులకు మడుగు లోత్తుతున్న అధికారులు తగినమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో కరువు రక్కసి కోరల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్న రైతులను,రైతు కూలీలను ఆదుకోవాలిసిన స్థానిక ఎమ్మెల్యే బస్సు యాత్ర పేరుతో తిరగడం దారుణం అన్నారు. సొంత మండలంలో రైతులు ఆత్మహత్య లు చేసుకున్నా కనీసం వారిని పరామర్శించిన దాఖలాలు లేవు. వర్షాలు లేక రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్న పల్నాడు జిల్లాలో ఒక్క మండలం కూడా కరువు మండలంగా ప్రకటించక పోవడం పల్నాడు ప్రజా ప్రతినిధుల చేతగాని తనానికి నిదర్శనం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా ట్యాంకర్ల ద్వారా నీరందించడంలో ప్రభుత్వం విఫలమయ్యిం దన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాలకు, తండాలకు ట్యాంకర్ల ద్వారా నీరందించి ఆదుకోవడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే వరికపూడి శల ప్రాజెక్ట్ పేరుతో మరొకసారి ప్రజలను మోసం చేస్తున్నాడని గడిచిన నాలుగన్నరేళ్లు అధికారంలో ఉన్న ఎమ్మెల్యే వరికపూడి శల ప్రాజెక్ట్ హామీని గాలికొదిలేసి చివరి 5 నెలల్లో శంఖుస్థాపన,పనులు ప్రారంభిస్తున్నామని రైతాంగాన్ని మోసం చేస్తున్నారు. ఇన్ని రోజులు గుర్తుకు రాని ప్రాజెక్ట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరొకసారి మభ్యపెట్టడానికి చూస్తున్నారని రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, అన్నారు.

# మంగళగిరిపై గురిపెట్టిన వైకాపా

- ప్రత్యే క దృష్టి.పెట్టిన వై. కా పా అధిష్టానం
- స్పీడ్ పెంచే విధంగా నేతలకు దిశ నిర్దేశం.
- 2024 ఎన్నికల్లో స్పీడ్ గా ఫ్యాన్ తిరగాల్సిందే
- ఇన్చార్జి లందరూ పార్టీ కోసం కృషి చేయాలని ఆదేశాలు
- పూర్తిస్థాయిలో పట్టును సాధించేందుకు ప్రభుత్వ ప్రణాళికలతో వైకాపా అధిష్టానం.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లాలోని మంగళగిరి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ గురిపెట్టి ఆ దిశగా అడుగులు వేస్తుంది. 20 24 ఎన్నిక.లలో మంగళగిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడు పర్యాయాలు వైసిపి అభ్యర్థి గెలిచి తీరాల్సిందేనన్న పట్టుదలతో పట్టు బిగుస్తోంది .గత ఎన్నికల్లో ఓటమి పాలైన తెలుగుదేశం పార్టీ నుండి ఎన్నికల బరిలో ఎవరు పోటీ చేసినప్పటికీ రానున్న ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో వైసిపి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే ధ్యేయంగా నియోజకవర్గంలోని నాయకులు ,కార్యకర్తలు లక్ష్యంగా పనిచేయాల్సిందేనన్న సంకేతాలు అధిష్టానం నుండి పిలుపు వచ్చినట్లుగా ఆ దిశగా పనిచేయటానికి సంకల్పం చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఇన్చార్జిలు ఆ విధంగా అధిష్టానమునకు అనుగుణంగా అంతా కలిసికట్టుగా పనిచేసి వైసీపీకి ఎదురులేదనే విధంగా స్పష్టం చేస్తున్నారు .మూడోసారి హ్యాట్రిక్ గా మంగళగిరి నియోజకవర్గంలో వైసిపి పార్టీని గెలిపించి ఫ్యాన్ స్పీడును పెంచాల్సిందేనని వైకాపా పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది .అధిష్టానం మంగళగిరి నియోజకవర్గం నకుప్రత్యేక నిధులు విడుదల చేయడంతో. మంగళగిరి అభివృద్ధి పరంగా దూసుకుపోతుంది .మంగళగిరి నియోజకవర్గంలో ముఖ్య నాయకులకు నామినేటెడ్ పోస్టులను పందారం. చేయడంతో నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు వైకాపా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పోరాడుతున్నారు . నియోజకవర్గం లో అభివృద్ధికి నోచుకోని పెండింగ్ సమస్యలు పేర్కొనిపోయాయని, అదే విధంగా దుగ్గిరాల నుండి మంగళగిరి వరకు నాలుగు లైన్ల రహదారి తో పాటు గ్రామంలోని అస్తవ్యస్తంగానున్న ప్రధాన రోడ్డు. ట్రాఫిక్ కు అంతరాయం గానున్న రోడ్ల వెడల్పుతో పాటు వంతెనలు, పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ నిర్మాణం ను పూర్తిచేసే ప్రక్రియల పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. నియోజకవర్గంలోని దుగ్గిరాల మండలం తో పాటు మరో ఐదు మండలాల్లో పూర్తికాని పెదవడ్లపూడి హై లెవెల్ ఛానల్ కింద 26వేల ఎకరాల్లో ఖరీఫ్ సీజన్లో. రైతాంగం నీటి సమస్యపైఎదుర్కొంటున్న విషయాలు. పై ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి విన తలు అందజేస్తున్నారు .ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ఆర్థిక ఇబ్బందులను తొలగిస్తూ ,ప్రజలు ,కార్యకర్తలు వెంటనే ప్రతి అడుగు వేస్తూ ప్రజల మధ్యనే శాసనసభ్యులు పయనిస్తూ తనదైన ముద్ర వేసి తక్షణమే చేతనైన సహాయం చేస్తూ కొండంత ధైర్యాన్ని అందజేస్తూ మీ చెంతనే మీకు అండగా ఉంటాన నే అభిప్రాయాన్ని అందజేస్తూ ప్రజల ముందుంటున్నారు. వైసిపి పార్టీ ప్రభుత్వపరంగా చేపట్టిన కార్యక్రమాల ను పార్టీ పరంగా అందజేస్తూనే గ్రామాలలోని సమస్యల ను కార్యకర్తల సమస్యలను నాయకుల ద్వారా తెలుసుకున్న వెంటనే తన సొంత నిధులను హెచ్చించి ,సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మధ్యనే ఉంటున్నందువలన రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిని వైకాపా పార్టీని మరొకసారి అధికారంలోకి తీసుకురావాలని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో ,మంగళగిరిలో హ్యాట్రిక్ దిశగా వైసిపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం మేమంతా కలిసికట్టుగా పనిచేస్తున్నామనే సంకేతాలను కార్యకర్తలు ,నాయకులు ,అభిమానులుఅందజేస్తున్నారు .గడిచిన రెండుసార్లు వైసిపి అభ్యర్థి విజయం సాధించగా 20 24 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి గెలుపును ఊహించిన విధంగా చూడకుండా ,ప్రత్యక్ష దృష్టితో అభ్యర్థి. గెలుపు విజయ బావుటా ఎగరవేసేందుకు తీవ్రంగా కృషి చేయాల ని అంటుండగా ఈ పర్యాయం వైకాపా అభ్యర్థి విజయం సాధించకుండా ,పొత్తు దిశగా యుద్ధరంగంలోకి దూకుతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి. చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు . తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన పార్టీఅధినేతలు ఆ వైపుగా అడుగులు వేస్తూ ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉన్న వైకాపా అధిష్టానం మంగళగిరి నియోజకవర్గమునకు మంచి ప్రోత్సాహమును అందించటంతో రెండు పర్యాయాలు గెలుపొందిన వైకాపా పార్టీ శాసనసభ్యులు తనదైన రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ ,తిరిగి ఎన్నికల్లో విజయం పొందేందుకు తీవ్రంగా కృషి చేస్తూ, కార్యకర్తలు నాయకుల లో ఉత్సాహాన్ని నింపుతున్నారు .ఎన్నికలకు మరో ఐదు ,ఆరు మాసాల వ్యవధి ఉన్నప్పటికీ మంగళగిరి నియోజకవర్గంలో తన పట్టును వీడకుండా వైకాపా గురిపెట్టగా ,హ్యాట్రిక్ ను చేదించే దిశగా ప్రత్యమ్నాయంగా తెలుగుదేశం జనసేనపార్టీ కార్యకర్తల లో జోష్ నింపుతూ గ్రామాల్లోని ప్రజలు ,కార్యకర్తలతో ముందుకు వెళుతున్నారు. ఏది ఏమైనా 20 24లో జరిగే ఎన్నికల్లో తిరిగి వైసిపి అభ్యర్థి గెలుపే దిశగా ఫ్యాన్ స్పీడును పెంచి కార్యకర్తలు , అభిమానులు నాయకులతో దూసుకుపోవడం విశేషం.

# వైసీపీ బస్సు యాత్రను ప్రజలు తిరస్కరించారు



- బెదిరించినా , ప్రలోభపెట్టినా బస్సు యాత్రకు ప్రజలు ముఖం చాటేశారు
- దళితుల్ని , బీసీల్ని , మైనారిటీలను మోసం చేసిన వైసీపీకి బస్సు యాత్ర చేసే హక్కు లేదు
- వైసీపీ నేతలకో చట్టం ,ప్రతిపక్ష నేతలకో చట్టం లేదని పోలీసులు గ్రహించాలి
- వైసీపీ నేతలు మూటాముల్లె సర్దుకుని సిద్ధంగా ఉండండి
- నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్

**గుంటూరు, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికారిక బస్సు యాత్రను ప్రజలు తిరస్కరిస్తున్నారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఆదివారం నగర పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారు లను , డ్వాక్రా మహిళలను , ఆర్పీలను , అంగన్ వాడీలను , ఆశా వర్కర్లను , వాలంటీర్లను అదిరించి, బెదిరించి , ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు లేక బస్సు యాత్ర పూర్తిగా విఫలమైందన్నారు. బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రులు , శాసనసభ్యులు ఖాళీ కుర్చీలకు ఉపన్యాసాలిచ్చారని ఎద్దేవాచేశారు. అసలు దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన , బీసీల , మైనారిటీల జీవితాల్లో చీకట్లు నింపిన వైసీపీ ప్రభుత్వానికి బస్సు యాత్ర చేసే నైతిక హక్కు లేదన్నారు. ముఖ్యమంత్రి పెదాల నుంచి మాత్రమే నా యస్సీలు , నా బీసీలు ,నా మైనారిటీలు అంటారని , అతని మనసులో తన సామాజిక వర్గానికి మాత్రమే చోటుంటుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అంభేడ్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతల సమావేశాలకు , ప్రజా ఉద్యమాలకు సవాలక్ష కారణాలతో అడ్డంకులు సృష్టిస్తున్న పోలీసులకు వైసీపీ నేతలు చేస్తున్న అడ్డగోలు కార్యక్రమాలు కనపడటం లేదా అని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ నేతలకో చట్టం , ప్రతిపక్ష నేతలకో చట్టం లేదన్న విషయాన్ని పోలీసులు గ్రహించాలని హితవు పలికారు. వైసీపీ దుర్మార్గాలను , దాష్టీకాలను , సంక్షేమం ముసుగులో చేస్తున్న ప్రజాధన దోపిడీని ప్రజలు గ్రహించారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని నేరేళ్ళ సురేష్ అన్నారు.

## ప్రత్యేక క్యాంపు లను అందరు సద్వినియోగ పరచుకోవాలి.

**అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి .కె.హేమ మాలిని రెడ్డి**

**మంగళగిరి మేజర్ న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 రెండవ రోజు ఆదివారం పోలింగ్ స్టేషన్ల లో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించారు. మంగళగిరి అర్బన్ పరిధి లోని అన్ని పోలింగ్ కేంద్రాలను పోలింగ్ అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, అడిషనల్ కమీషనర్ కె హేమ మాలిని రెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా విడుదల అయిన ఓటర్ల జాబితాలో ఓటర్లు తమ పేరు ఉందో లేదో చూసుకోవచ్చునని ఏవైనా తప్పులు ఉన్నప్పటికీ సరి చేసుకోవాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం 6, ఓట్ల తొలగింపు కోసం ఫారం 7 ఓటరు జాబితాలో మార్పు చేర్పులు, సవరణల కోసం ఫారం 8 లను సమర్పించాలని కోరారు. 4,5 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బి ఎల్ ఓ లు అందుబాటులో ఉంటారని డిసెంబర్ 2, 3 తేదీల్లోనూ ఈ స్పెషల్ క్యాంప్ జరుగుతుందని అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.



## వికలాంగునికి ఆర్థిక సహాయం అందించిన గుంటూరు తూర్పు నాయకులు షేక్ జియావుర్ రెహమాన్



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు ఎల్ ఆర్ కాలనీకు చెందిన నాగుల్ మీరా తండ్రి 20 సం. క్రితం అకస్మాత్తుగా మరణించారు, తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక, ఆరు సంవత్సరాల వయసు ఉన్న నాగుల్ మీరా తండ్రి చనిపోయారు అన్న దిగులుతో షాకుకు గురై అనారోగ్యం పాలయ్యారు. అప్పటినుంచి నడవలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైనారు. నాగుల్ మీరా పోషణ తల్లి మీరాభి దగ్గరుండి చూసుకుంటున్నారు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతూ, జీవనోపాధిలేక ఇల్లు గడవటం కష్టంగా ఉన్న తరుణంలో. గుంటూరు తూర్పు రాజకీయ నాయకులు షేక్ జియా వుర్ రహమాన్ గారి దృష్టికి రావడంతో, స్వయంగా నాగుల్ మీరా నివాసానికి వెళ్లి వారికి ఆర్థిక సహాయం అందించారు. నాగుల్ మీరా వైద్యం కోసం అవసరమైన ఖర్చులో తన వంతు సహాయం చేస్తానని మాట ఇచ్చారు. షేక్ జియా వుర్ రహమాన్ గారు మాట్లాడుతూ నడవలేని పరిస్థితిలో, పూర్తిగా అంగవైకల్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నటువంటి నాగుల్ మీరాకు ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాబక్షు, సలీం, అన్సారి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## బాల బ్రహ్మాచారికి గౌరవ డాక్టరేట్



**గుంటూరు, మేజర్ న్యూస్:** మాజీక్ బుక్ ఆఫ్ రికార్డు , ఆర్ట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో భాగంగా న్యూ ఢిల్లీ లో డాక్టర్ ఎస్ బాల బ్రహ్మాచారినీ గౌరవ డాక్టరేట్ తో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భముగా ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రముఖ నటులు డాక్టర్ మనోజ్ భాటియా మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుంచి గుంటూరు లో పేద ప్రజలకు ఉచితంగా ఫిజియో థెరపీ , ఆయుర్వేద వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ బాల బ్రహ్మాచారి సేవలు మరువలేనివి అన్నారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వచ్చిన ప్రముఖులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమములో ప్రముఖ సినీ నటులు సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ గనగల్ల విజయ కుమార్, డాక్టర్ మాచవరం గౌరీ శంకరాచార్యులు, డాక్టర్ లక్ష్మి. డాక్టర్గు గురుమూర్తి. వేదాల రవీంద్ర శర్మ పలురువు ప్రముఖులు లు పాల్గొన్నారు.

## నేడు గుంటూరు కార్పొరేషన్ లో స్పందన



**గుంటూరు, మేజర్ న్యూస్:** నవంబర్ 6వ తేది సోమ వారం ప్రజల నుండి స్థానిక సమస్యలపై అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ (ఇంచార్జీ) పివికె భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు లి స్పందన కార్యక్రమం జిఎంసి కౌన్సిల్ హాల్లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సచివాలయాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన జరుగుతుందని, స్థానికంగా పరిష్కారం కాని సమస్యల పై కమిషనర్ కి అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు.

# ఉమ్మడి జెండాలో దళితుల ఎజెండా ఉండాలి

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు బాలకోటయ్య లేఖ



**తుళ్లూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడి ఎజెండాతో జనంలోకి వెళ్లాలని నిర్ణయించటాన్ని ఆహ్వానిస్తున్నామని,రెండు పార్టీల ఉమ్మడి ఎజెండాలో దళితుల ఎజెండా ఉండాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ఆరు అంశాలతో తెలుగు దేశం పార్టీ 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరిట, మరో ఆరు అంశాలతో జనసేన పార్టీ 'షణ్ముఖ వ్యూహం' పేరిట మేనిఫెస్టోలు విడుదల చేశాయన్నారు. వైకాపా పాలనలో తొలి బాధితులు, తుది బాధితులు ఎస్సీ, ఎస్టీలే అన్నారు ఉపాధి అవకాశాలు కోల్పోయినా, ఉద్యోగాలు రాకపోయినా, దాడులు, దౌర్జన్యాలు,హత్యలు, అత్యాచారాలు, శిరోముండనాలు, మూత్ర విసర్జనలకు గురి అవుతున్న వాళ్ళు దళితులే అని చెప్పారు. దశాబ్దాలుగా అమలు జరుగుతున్న 27 రకాల ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాలు నిలిపేశారని, వేలకోట్ల ఎస్సీ, ఎస్టీల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించారన్నారు. బ్యాంకు లింకేజి రుణాలు, భూమి కొనుగోలు పథకం, కార్పొరేషన్లకు నిధులు కేటాయింపులు ఏవీ లేవన్నారు. పైగా ఏక చక్రపురంలో బకాసురుడు అనే రాక్షసుడు బండెడు బువ్వ, రెండు దున్నపోతులు, ఇంటికొక మనిషిని ఆరగించినట్లు నాలుగున్నరేళ్ళ వైకాపా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారిని ఇంటికొకరు చొప్పున తినేస్తోందని చెప్పారు. డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చెన్న, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, చీరాల కిరణ్ బాబు, నంద్యాల నాగమ్మ, పులివెందుల మహాలక్ష్మి, నంద్యాల అబ్దుల్ సలాం, ఒంగోలు నూకానమ్మ, అమర్నాథ్, శిరోముండనం వరప్రసాద్, కంచికచర్ల శ్యాం కుమార్ వంటి అనాగరిక సంఘటనలు లెక్కకు మించి జరిగాయని తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టోలో అత్యంత ప్రాధాన్యత కలిగిన దళితుల జీవితాలకు, బతుకు తెరువుకు, ఆత్మగౌరవానికి భరోసా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గతంలో గన్నవరం యువ గళంలో తెలుగు దేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు స్వయంగా కలిసి నివేదిక ఇచ్చామని, ఈనెల 9వ తేదీన జరిగే రెండు పార్టీల ముఖ్య సమావేశంలో దళిత ఎజెండాపై చర్చించాలని పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు లేఖలు పంపినట్లు బాలకోటయ్య వివరించారు.

# స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం సర్వేలో 'ప్రపంచంలో అత్యుత్తమ శాస్త్రవేత్తల జాబితాలో విఐటి ప్రొఫెసర్లు

తుళ్లూరు మేజర్ న్యూస్ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం చేసిన సర్వేలు ప్రపంచ అత్యుత్తమ శాస్త్రవేత్తల జాబితాలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన నలుగురు శాస్త్రవేత్తలకు స్థానం దక్కింది .విఐటి -ఏపి విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వే ప్రకారం 'ప్రపంచంలోని టాప్ 2% శాస్త్రవేత్తల' ప్రతిష్ఠాత్మక జాబితాలో వారు నిలిచారు ఈ మేరకు విఐటి యాజమాన్యం విలేకరు సమావేశంలో విషయాన్ని వెల్లడించారు ప్రొఫెసర్ సచినందన్ మోహంతి స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్ ఎం అజీజ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ సూరిపెద్ది శ్రీనివాస్, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్. జయేంద్ర కుమార్, స్కూల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఈ నలుగురు కు స్థానం దక్కినట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఎస్వి కోటారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాఎ ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ ఈ నిష్ణాతులైన అధ్యాపకులకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అధ్యాపకులు వారి వారి రంగాలకు చేసిన కృషి, నిబద్ధతకు నిదర్శనంగా ఈ గుర్తింపు రావటం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలియచేసారు. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (NIRF) మరియు ప్రపంచ QS ర్యాంకింగ్‌లపై ఇది గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యా సంస్థల నాణ్యత మరియు కీర్తిని అంచనా వేయడంలో ఈ ర్యాంకింగ్‌లు ఉపకరిస్తాయని తెలియచేసారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాఎ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ స్టాన్‌ఫోర్డ్ యొక్క 'వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్స్' జాబితాలో విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్‌లు ఉండటం విశ్వవిద్యాలయం కీర్తికి మరొక కలికితురాయని అభివర్ణించారు. రవీంద్ర ధూలి (డీన్, అకడమిక్ రీసెర్చ్) మాట్లాడుతూ, ఈ నలుగురు ప్రొఫెసర్స్ సాధించిన ఘనత వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను పెంపొందించడానికి మరియు విశ్వవిద్యాలయ నిబద్ధతను చాటిచెబుతుందని , విద్యారంగంలో విశ్వవిద్యాలయం ప్రతిష్ఠ, గుర్తింపు పెరగదానికి దోహద పడుతుందని అన్నారు.

# గుంటూరు జిల్లా మహిళా ప్రభుత్వ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక



**గుంటూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో ఆదివారం గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల మహిళా విభాగం ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలకు జిల్లా ఉపాధ్యక్షులు శ్యాం కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ జి నాగసాయి మహిళా విభాగం చైర్ పర్సన్ శ్రీమతి సుగుణ హాజరయ్యారు. జిల్లా కార్యవర్గాన్ని ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ఎల్ పద్మావతి కార్యదర్శిగా యు సుమిత్రా దేవి సహాధ్యక్షురాలుగా పి హేమలత జిల్లా కోశాధికారిగా శేషు కుమారి కార్యనిర్వాహక సెక్రటరీగా రమణ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా రాష్ట్ర పరిశీలకులు జి నాగసాయి, సుగుణ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎల్ పద్మావతి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తానని చెప్పారు. మహిళల హక్కులు కాపాడటమే బాధ్యతగా పనిచేస్తానని మహిళా ఉద్యోగులకు హామీ ఇచ్చారు సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి యు సుమిత్రాదేవి మాట్లాడుతూ మహిళ ఉద్యోగులు తమ కార్యాలయాల్లో సంతోషంగా విధులు ఇంద్రవర్తించేలా మంచి వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. ఇందుకోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా , జిల్లా అర్గన సెక్రెటరీ కరీముల్లా శాఖాద్రి ఉపాధ్యక్షులు శ్యామ్ కుమార్, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు కార్యదర్శి సాంబశివారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నగరశాఖ కార్యవర్గ సభ్యులు, తాలూకా యూనిట్ అధ్యక్షులు తదితరులుపాల్గొన్నారు

### తాడికొండ గ్రామంలో ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన బూత్ లెవల్లో జరిగిన ఓటరు పరిశీలన



**తాడికొండ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆదేశం మేరకు తాడికొండ గ్రామంలో ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన బూత్ లెవల్లో జరిగిన ఓటరు పరిశీలన కార్యక్రమంలో తాటికొండ గ్రామంలోని 18 ఎలక్షన్ బూతులను పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు గతంలో 14,907 ఓట్లు ఉండగా ప్రస్తుతము 14968 ఓట్లు అయినవి అయితే గ్రామంలో కొత్తగా చేరిన ఓట్లు గాని ఆన్లైన్లో వేరే చోట నుంచి ఇక్కడికి మార్చుకున్నవి కానీ 283 ఉండగా మరణించిన వారివి 222 తొలగించటం జరిగినది డోర్ నెంబరు లేకుండా రెండు ఓట్లు ఉన్నవి కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్లకోటేశ్వరరావు దనేకుల హరిబాబు నూతక్కి శంకరు ఆరుమళ్ళ పోలా రెడ్డి వెంకట్రావు మొగిలి గోపి మిక్కిలి కిరణ్ మోహన్ రావు రఫీ నీరుకొండ పెద్దబ్బాయి దనేకుల నాగేశ్వరరావు కనగాల బాబి దొప్పలపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

### ఆలయ అభివృద్ధికి దాత విరాళం దుగ్గిరాల



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠం రాజుకొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత విరాళం.ను అందజేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డిసిహెచ్ రెడ్డి ఆదివారం తెలిపారు .ఆలయ అభివృద్ధికి ప్రవాస ఆంధ్రుడు కంతేటి శ్రీకాంత్ లక్ష 50 వేల రూపాయల విరాళమును కార్యనిర్వాహణ అధికారికి అందజేశారు .ఆలయ మర్యాదలతో శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి డిసిహెచ్ రెడ్డి, ట్రస్ట్ దేవ భక్తుని. రంగప్రసాద్ ,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

### శివారు కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలి



**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని మండల పరిధిలోని గ్రామాలకు శివారు కాలనీలలో ప్రజలకి మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సంబంధించిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ డిమాండ్ చేశారు ఆదివారం మండల పరిధిలోని నంబూరు గ్రామ పంచాయతీ శివారు కాలనీ సుందరయ్య కాలనీలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని నేతాజీ నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీలో పలు సమస్యలను కమిటీ గుర్తించి ఆయా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ అధికారులకు మెమోరాండం సమర్పించింది. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తదిత రులు మాట్లాడుతారని నేతాజీ తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు డివి నరసింహారావు మండల కార్యదర్శి కే సుబ్బారావు సాంబ య్య ఏసు దానేలు శేషగిరి బాబు పాల్గొన్నారు

### సంక్షేమ పథకాల కోసం జగన్ అవసరం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అవసరమని రూరల్ మండలం జడ్పిటిసి సభ్యులు తుమ్మల సుబ్బారావు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు మేకతోటి సుచరిత క్యాంపు కార్యాలయంలో "ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే? " మరియు పార్టీ బలోపేతానికి ఈనెల తొమ్మిదో తారీఖున చేపట్టిన కార్యక్రమం కొరకు గుంటూరు రూరల్ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎం.పి. టీ.సి సభ్యులు, కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులతో ఆదివారం సమీక్ష సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు గుంటూరు, రూరల్ మండల జెడ్పీటీసీ సభ్యులు తుమ్మల సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి డైరెక్టర్ ఇంద్ర, జే ఏ సి కన్వీనర్ ఎదురుపాక వెంకట్, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ దగ్గుల మల్లికార్జున్ రెడ్డి, ఎంపీటీసీ కాకాని రమేష్, సర్పంచ్ లు డబ్బుగి సూర్య ప్రకాష్ రావు, శిరీష, నల్లమేకల మాధవరావు, దర్శి సతీష్, వెంకట్రావు, నాలాది శ్రీనివాసరావు, మరియు గుంటూరు రూరల్ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# పూర్వ వైభవం కోల్పోతున్న పొన్నూరు ఆర్టీసీ డిపో






- అరకొర ఆర్టీసీ బస్సులతోనే పొన్నూరు ప్రయాణికులకు సేవలు
- దూర ప్రాంత ప్రయాణికులకు అందుబాటులోకి రాని ఆర్టీసీ సర్వీసులు
- ప్రైవేటు వాహనాలతో గండిపడుతున్న ఆర్టీసీ ఆదాయం
- ఆటోలనియంత్రణలో లోపించిన రవాణా శాఖ అధికారుల తనిఖీలు
- బెంగుళూరు రాజమండ్రి నగరాలకు నూతన బస్సులు ప్రారంభించాలి

**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్...**పొన్నూరు ఆర్టీసీ డిపో రోజు రోజుకి పూర్వవైభవం కోల్పోతుంది. పొన్నూరులో అరకొర ఆర్టీసీ బస్సులతోనే ప్రయాణికులకు సేవలు అందిస్తున్నారు. ఎంతోకాలంగా పొన్నూరు నుండి దూర ప్రాంతాలైన బెంగళూరు, రాజమండ్రి, విశాఖపట్నం మహానగరాలకు బస్సులు నడిపించాలని ఆర్టీసీ ప్రయాణికులు స్థానిక ప్రజాప్రతినిధులు , ఆర్టిసి ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. పొన్నూరు ఆర్టీసీ డిపో పరిధిలో రూట్లలో ప్రైవేటు వాహనాలు లెక్కకు మించి అనధికారికంగా తిరుగుతున్నప్పటికీ సంబంధిత రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ, తనిఖీలు లోపించటంతో ఇష్టరాజ్యంగా వాహనాలు తిరుగుతున్నాయి. దీంతో ఆర్టీసీ డిపోకు పెద్ద ఎత్తున ఆదాయంకు గండి పడుతుంది.గుంటూరు ఉమ్మడి జిల్లాలో పొన్నూరు ఆర్టీసీ డిపోకు ప్రత్యేకత ఉంది. జిల్లా లోనే పొన్నూరు అతిపెద్ద ఆర్టీసీ డిపో. మార్చి 9వ తేదీ 1966 లో పొన్నూరు ఆర్టీసీ డిపోను అప్పటి ఉన్నతాధికారి వీబిరాజు ప్రారంభించారు. ఆర్టీసీ డిపో నష్టాల్లో కూరుకుపోయిందని 2006 డిసెంబర్ 26వ తేదీన మూసివేశారు. తిరిగి తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో రాగానే అప్పటి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ 2014 అక్టోబర్ 10వ తేదీన పునః ప్రారంభించారు. ప్రస్తుతం ఈ డిపోలో 38 ఆర్టీసీ బస్సులు 46 సర్వీసులతో పొన్నూరు నుండి వివిధ ప్రాంతాలకు నడుపుతూ ప్రయాణికులకు సేవలందిస్తున్నారు. ఇటీవల పొన్నూరు నుండి శ్రీశైలం, తిరుపతి రూట్ లో నడుపుతున్న బస్సులు తో నష్టాలు వస్తున్నాయని మూడు బస్సులను రద్దు చేశారు. ప్రస్తుతం పొన్నూరు డిపోలో ఏడు సూపర్ లగ్జరీ బస్సులు, 5 ఎక్స్ ప్రెస్ లు, 26 పల్లె వెలుగు బస్సులు నడుపుతున్నారు. వీటిలో ఏడు హయ్యర్ బస్సులు ఉన్నాయి. పొన్నూరు డిపోకు 38 ఆర్టీసీ బస్సుల ద్వారా తరాసరి రోజుకు ఆరు లక్షల 20 వేల రూపాయలు ఆదాయం వస్తుంది. ఆర్టీసీ డిపో, గ్యారేజ్ లో 232 మంది సిబ్బంది, కార్మికులు పనిచేస్తున్నారు.



మాచర్ల, రాజమండ్రి, విశాఖపట్నం నగరాలకు పొన్నూరు నుండి బస్ సర్వీసులు నడపడం ద్వారా డిపోకు మరింత అదనపు ఆదాయం చేకూరటంతో పాటు ప్రయాణికులకు మరిన్ని సేవలు అందించవచ్చునీ వారు కోరుతున్నారు. పొన్నూరు నుండి బెంగళూరు వెళ్ళటానికి రైలు సౌకర్యం లేకపోవడంతో ఇక్కడి సాఫ్ట్వేర్ ఉద్యోగులు తెనాలి, బాపట్ల వెళ్లి శేషాద్రి వంటి సూపర్ ఫాస్ట్ రైళ్ల పై ఆధార పడాల్సి వస్తుంది. దీనివల్ల పొన్నూరు నుండి బెంగళూరుకు సూపర్ లగ్జరీ బస్ సర్వీసును ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ ప్రయోజనం శూన్యంగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు నడుపుతున్న రూట్లలో ఆటోలు తాకిడి పెరగటం వల్ల ఆర్టీసీ బస్ సర్వీసులను రద్దు చేశారు. దీనివల్ల పలు రూట్లో లోని ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అనుమతులు లేని రూట్లో ప్రైవేటు వాహనాలు నడపటం వల్ల ఆర్టీసీకి నష్టం రావటంతో పాటు రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. ఆటోల్లో సీటింగుకు మించి ప్రయాణికులను ఎక్కించటం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రయాణికులు రద్దీగా ఉండే రూట్లలో ఎలాంటి అనుమతులు, పత్రాలు లేకుండా ఆటోలు విచ్చలవిడిగా తిప్పటం వల్ల ఆర్టీసీ బస్సులకు కలెక్షన్లు లేకపోవడం వల్ల ఆ రూట్లలో సర్వీస్ లను ఆర్టీసీ అధికారులు రద్దు చేస్తున్నారు. పొన్నూరు- కాకుమాను, పొన్నూరు- నారాకోడూరు, పొన్నూరు- బోడిపాలెం, పొన్నూరు -చెరుకుపల్లి రూట్లలో ఇబ్బడి ముబ్బడిగా ఆటోలు తిరగటం వల్ల ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. ప్రైవేటు వాహనాలను నియంత్రించాల్సిన రవాణా శాఖ అధికారులు, స్థానిక పోలీసుల పర్యవేక్షణ, నియంత్రణ, తనిఖీలు లోపించడం వల్ల ఆటోల నిర్వహకులు ప్రయాణికుల ముక్కు పిండి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని వారు వాపోతున్నారు. గతంలో వారానికోసారి రవాణా శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ పేరుతో ప్రైవేటు వాహనాలను తనిఖీలు నిర్వహించేవారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రైవేటు వాహనాల నియంత్రణ చేసే అధికారులు కరువయ్యారని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనివల్ల పలు రూట్లో లో నష్టాలు వస్తున్నాయని ఆర్టిసి అధికారులు పొన్నూరు- కాకుమాను, పొన్నూరు - బోడిపాలెం, రేపల్లె -గుంటూరు రూట్లలో బస్ సర్వీస్ లను రద్దు చేశారు.

**ప్రయాణికులు కోరితే పరిశీలిస్తాం... పొన్నూరు ఆర్టీసీ డిఎం అజిత కుమారి**

పొన్నూరు నుండి బెంగళూరు, వైజాగ్, రాజమండ్రి వంటి మహానగరాలకు బస్సులు నడపాలని ప్రయాణికులు కోరితే పరిశీలిస్తాం. ఇప్పటివరకు తమకు ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. భవిష్యత్తులోనైనా పొన్నూరు డిపో నుండి దూర ప్రాంతాలకు బస్సులు నడిపేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటాం.

## ముగిసిన స్పెషల్ ఓటర్ల క్యాంపియన్ డే

- అసెంబ్లీ సెగ్మెంట్లో రెండు రోజుల్లో 785 దరఖాస్తులు
- అసెంబ్లీ సెగ్మెంట్ ఈ ఆర్ వో హరిహరనాథ్



**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ ఆర్ ఓ వై .హరిహర నాథ్ స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం నియోజకవర్గంలోని పెదకాకాని, చేబ్రోలు, పొన్నూరు మండలాల తో పాటు, పొన్నూరు అర్బన్ లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .వారితోపాటు ఆయా మండలాల తహశీల్దార్లు, ఏ ఈ ఆర్ వో లు పి రత్నం, కెవి గోపాలకృష్ణ, ఎస్ కేదార్నాథ్ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ సిఎంఈ. నయీమ్ అహ్మద్ లతోపాటు పొన్నూరు ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ఫణి కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తదితర సిబ్బంది , బిఎల్వోలు పాల్గొన్నారు. మండలాల వారీగా రెండు రోజులపాటు వచ్చిన క్లైముల వివరాలను ఈ ఆర్ ఓ హరిహరనాథ్ తెలియజేశారు. నాలుగో తేదీన వివిధ క్లైములు పురుషులు 158, స్త్రీలు 164, మొత్తం 322 వచ్చాయని తెలిపారు. అలాగే ఐదో తేదీన పురుషులు 248, స్త్రీలు 215, మొత్తం 463 దరఖాస్తులు చేసుకున్నారు. పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చేబ్రోలు మండలంలో 71 పోలింగ్ కేంద్రాలు, పెదకాకానిలో 74, పొన్నూరులో 64, పొన్నూరు అర్బన్ లో 55 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## అసంఘటిత రంగంలో కార్మికులకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలి

**తుళ్లూరు, మేజర్ న్యూస్:** అసంఘటిత రంగ కార్మికులకు 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, వారికి సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని సిఐటియు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం చెరుకూరి సుశీల అధ్యక్షతన తుళ్లూరులో జరిగిన రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం విస్తృత సమావేశం లో నేతాజీ మాట్లాడుతూ కార్మిక వర్గం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నవంబర్ 15 న విజయవాడలో జరుగుతున్న ప్రజారక్షణ భేరి సభ లోకార్మికు లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన. కార్మికులు, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో కార్మికుల కుటుంబాలు గడవడం కష్టం అయిపోతుందని అన్నారు. రాజధానిలో పారిశుద్ధ్య కార్మికులతో వెట్టిచాకిరి చేపిస్తూ వారికి కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదని అన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగితే సిఐటియు చూస్తూ ఊరుకోదని వారికి అండగా నిలుస్తుందని అన్నారు. రాజధాని పారిశుధ్య కార్మికులను ఆప్కాస్ లోకి తీసుకొని పని భద్రత కల్పించాలని నేతాజీ డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు జీతం 15000 మెడికల్ ఎలివేషన్స్ 6000 కలిపి 21 వేలు ఇవ్వాలని అన్నారు. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ రాజధాని పారిశుధ్య కార్మికులకు 18 నెలలుగా పెండింగ్ ఉన్న పీఎఫ్ చెల్లించకుండా తమకు సంబంధం లేదని సిఆర్డి అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే పెండింగ్ ఉన్న కార్మికుల పిఎఫ్ కార్మికుల ఖాతాల్లోకి జమ చేయకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. చీటికిమాటికి కార్మికులను వేధింపులకు గురి చేస్తూ మీరు మానుకోండి అంటూ మానుకోకపోతే మేమే తీసేస్తామంటూ కార్మికులపై బెదిరింపులకు దిగటం అన్యాయం అని అన్నారు . కార్మికులను అన్యాయంగా పారిశుద్ధ్య విధుల నుండి తొలగిస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదని తొలగించిన కార్మికుల కుటుంబాల సభ్యులతో అధికారుల వద్ద ఆందోళనలు చేపడతామని రవి హెచ్చరించారు

# వివేకానందుని ఆశయాలు స్ఫూర్తి కావాలి



**తెనాలి, మేజర్ న్యూస్:** స్వామి వివేకానందుని అశయాలను స్ఫూర్తిగా తీసకొని భారత్ వికాస్ పరిషత్ స్వచ్ఛంద సభ్యుల మందుకు సాగాలని తెనాలి డి.ఎస్.పి బి .జనార్ధనరావు అన్నారు. ఆదివారం కొత్తపేట లోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో తెనాలి భారత్ వికాస్ పరిషత్ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వివేకానందుని భావజాలానికి తానకూడా ఆకర్షితుడనయ్యానని పేర్కొంటూ దేశభక్తిపరులు మేథావులు జాతిఔన్నత్యం ఆకాక్షించేవారు భారత సంస్కృతీ సాంప్రదాయాలను , మానవ సౌభ్రాతత్వం నైతిక విలువల పెంచే లక్ష్యంతో భారత వికాస్ పరిషత్ తెనాలి ముందుకూ సాగాలని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత వికాస్ పరిషత్ కార్యవర్గ సభ్యులు అద్యక్షునిగా పెనుగొండ వేంకటేశ్వర్లు కార్యదర్శిగా యేపూరి హరిపూర్ణ ప్రసాద్ ఆర్థిక కార్యదర్శి గా PVB రమేష్ మరియు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం గావించారు, అనంతరం డివిజన్ అద్యక్షుల రూపేష్ చంద్ జైన్ మాట్లాడుతూ తెనాలి లో అనతి కాలంలోనే సభ్యల ఆదరణ పెరగుతుందని అందుకు జరిగిన క్విజ్ పోటీలో పలవిద్యాసంస్థల పాల్గొనటమే అని అన్నారు, ఈసందర్భంగా క్విజ్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ శక్రటరీ సంపర్క్ లు భైరిశెట్టి మల్లిఖారునరావు చుండూరు మురలీథర్ రాజశేఖర్ భాస్కరని శ్రీనివాసరావు చుండూరు శాయి పారిశ్రామికవేత్త గొడవర్తి హరేరాం ప్రభృతులు పాల్గొన్నారు.

## బహిరంగ మద్యసేవనంపై కేసుల నమోదు

**తెనాలి, మేజర్ న్యూస్:** పోలీసలు రోజూ తనిఖీ చేస్తూ కేసులు పెడుతున్నా ఆర బయట మద్యం సేవిస్తున్న వార ఆ అలవాటు మాన లేకపోతున్నారు. ఆదివారం తెనాలి గ్రామీణ మండల కొలకలూరు గ్రామ శివారు మరియు నందివెలుగు జంక్షన్ లో గల హెూటల్లో సమీపంలో బహిరంగంగా మద్యాన్ని పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగింది వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది సదరు ప"6"గురి వ్యక్తులను గౌరవ కోర్టు వారి ముందు హాజరు పరుస్తామని తాలూక పోలీసులు తెలిపారు



10వ తరగతితో ప్రభుత్వోద్యోగం

# ఇంటిలిజెన్స్ బ్యూరోలో ఉద్యోగాలు

IB Recruitment

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వం- మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్‌కు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో (IB) దేశవ్యాప్తంగా ఐబీ పరిధిలోని సబ్సిడియరీ ఇంటెలిజెన్స్ బ్యూరోల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 677 పోస్టులను భర్తీ చేయటానికి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా సెక్యూరిటీ అసిస్టెంట్, ఎంటీఎస్ పోస్టులను భర్తీ చేస్తారు. వివరాలు పరిశీలిద్దాం..

**ఖాళీల వివరాలు**

సెక్యూరిటీ అసిస్టెంట్/ మోటార్ ట్రాన్స్‌పోర్ట్: 362 పోస్టులు, మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ (జనరల్): 315 పోస్టులు మొత్తం ఖాళీలు 677 ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో సెక్యూరిటీ అసిస్టెంట్/ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ హైదరాబాద్‌లో 7 పోస్టులు, విజయవాడలో 5 పోస్టులు, మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ (జనరల్) పోస్టులు హైదరాబాద్‌లో 10 పోస్టులు, విజయవాడలో



10పోస్టులు ఉన్నాయి.

**అర్హతలు:**

ఎంటీఎస్ ఖాళీలకు మెట్రిక్యులేషన్ (10వ తరగతి) ఉత్తీర్ణత. ఎస్ఏ/ ఎంటీ పోస్టులకు డ్రైవింగ్ లైసెన్స్‌తో ఏడాది పని అనుభవంతో పాటు మోటార్ మెకానిజం పరిజ్ఞానం కలిగి ఉండాలి.

**వయోపరిమితి:**

ఎస్ఏ/ ఎంటీ పోస్టులకు 27 ఏళ్లు మించకూడదు. ఎంటీఎస్ ఖాళీలకు 18-25 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హత గల అభ్యర్థులు నవంబర్ 13వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పే స్కేల్:**

నెలకు ఎస్ఏ/ ఎంటీ పోస్టులకు రూ. 21,700- రూ. 69,100. ఎంటీఎస్ ఖాళీలకు రూ. 18,000 - రూ. 56,900.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:**

అనంతపురం, చీరాల, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ తదితర కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా 153 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థులు ఏవైనా 5 పరీక్ష కేంద్రాలను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేసుకోవాలి.

**దరఖాస్తు ఫీజు:**

రూ. 500 గా నిర్ణయించారు. (పరీక్ష ఫీజు 50 రూపాయలు, ప్రాసెసింగ్ ఫీజు 450 రూపాయలు)

**దరఖాస్తు విధానం :**

అభ్యర్థులుఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అందుకు అభ్యర్థులకు నిర్ణత సర్టిఫికెట్లతో పాటు మొబైల్ నంబరు, ఈ మెయిల్ ఐడీ ఉండాలి.

**ఎంపిక ప్రక్రియ:**

టైర్-1 రాత పరీక్ష (ఆబ్జెక్టివ్), టైర్-2 రాత పరీక్ష (డిస్క్రిప్టివ్)- ఎంటీఎస్ పోస్టులకు మాత్రమే, డ్రైవింగ్ స్కిల్ టెస్ట్ (ఎస్ఏ/ ఎంటీ పోస్టులకు మాత్రమే), ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

**పరీక్షా విధానం :**

సెక్యూరిటీ అసిస్టెంట్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్,మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ (జనరల్) లకు టైర్-1 రాత పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. సమయం ఒక గంట ఉంటుంది. మొత్తం 4 విభాగాలలో 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. అవి

a) General Awareness (40 మార్కులు)

b) Quantitative Aptitude (20మార్కులు)

c) Numerical/Analytical/Logical ability & Reasoning (20 మార్కులు)

d) English Language (20 మార్కులు)

తప్పు సమాధానాలకు నాలుగోవంతు మర్కులు తగ్గిస్తారు. ఎంటీఎస్ పోస్టులకు మాత్రమే టైర్-2 రాత పరీక్ష English Language and Comprehension (డిస్క్రిప్టివ్)లో ఉంటుంది. మొత్తం ఖాళీలకు 10 రెట్ల సంఖ్యలో అభ్యర్థులను టైర్-2 రాత పరీక్ష కు పిలుస్తారు.

**ముఖ్యమైన తేదీలు :**

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, దరఖాస్తు ప్రారంభ తేదీ:** అక్టోబర్ 14, 2023

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** నవంబర్ 13, 2023

**దరఖాస్తు ఫీజు చెల్లింపు చివరి తేదీ:** నవంబర్ 16, 2023

**దరఖాస్తు ఫీజు:** రూ. 500

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ : https://www.mha.gov.in/, www.ncs.gov.in

## విభాగాల వారీగా ఖాళీల వివరాలు

| SN | Subsidiary Intelligence Bureau/SIB | Rank | Vacancies with reservation break-up | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | UR | OBC (NCL) | SC | ST | EWS | Total |
| 1. | Agartala | SA/MT | 4 | 0 | 1 | 1 | 0 | 6 |
| | | MTS/Gen | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 2. | Ahmedabad | SA/MT | 6 | 2 | 0 | 1 | 0 | 9 |
| | | MTS/Gen | 9 | 4 | 0 | 1 | 0 | 14 |
| 3. | Aizawl | SA/MT | 2 | 0 | 0 | 1 | 0 | 3 |
| | | MTS/Gen | 3 | 0 | 0 | 2 | 1 | 6 |
| 4. | Amritsar | SA/MT | 3 | 0 | 0 | 0 | 0 | 3 |
| | | MTS/Gen | 1 | 0 | 0 | 0 | 1 | 2 |
| 5. | Bengaluru | SA/MT | 5 | 2 | 1 | 0 | 0 | 8 |
| | | MTS/Gen | 6 | 4 | 0 | 2 | 2 | 14 |
| 6. | Bhopal | SA/MT | 6 | 1 | 1 | 2 | 1 | 11 |
| | | MTS/Gen | 5 | 0 | 0 | 0 | 0 | 5 |
| 7. | Bhubaneswar | SA/MT | 6 | 1 | 1 | 1 | 0 | 9 |
| | | MTS/Gen | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 8. | Chandigarh | SA/MT | 5 | 2 | 1 | 0 | 1 | 9 |
| | | MTS/Gen | 6 | 0 | 0 | 0 | 1 | 7 |
| 9. | Chennai | SA/MT | 6 | 2 | 1 | 0 | 0 | 9 |
| | | MTS/Gen | 8 | 4 | 0 | 0 | 2 | 14 |
| 10. | Dehradun | SA/MT | 6 | 0 | 1 | 0 | 0 | 7 |
| | | MTS/Gen | 1 | 0 | 0 | 0 | 1 | 2 |
| 11. | Delhi/IB Hqrs. | SA/MT | 42 | 24 | 13 | 6 | 8 | 93 |
| | | MTS/Gen | 48 | 25 | 0 | 7 | 18 | 98 |
| 12. | Gangtok | SA/MT | 3 | 1 | 0 | 1 | 0 | 5 |
| | | MTS/Gen | 4 | 1 | 0 | 1 | 0 | 6 |
| 13. | Guwahati | SA/MT | 6 | 2 | 0 | 1 | 1 | 10 |
| | | MTS/Gen | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 14. | Hyderabad | SA/MT | 5 | 1 | 1 | 0 | 0 | 7 |
| | | MTS/Gen | 5 | 3 | 0 | 1 | 1 | 10 |
| 15. | Imphal | SA/MT | 2 | 0 | 0 | 1 | 0 | 3 |
| | | MTS/Gen | 4 | 1 | 0 | 1 | 1 | 7 |
| 16. | Itanagar | SA/MT | 8 | 0 | 0 | 5 | 0 | 13 |
| | | MTS/Gen | 7 | 0 | 0 | 1 | 1 | 9 |
| 17. | Jaipur | SA/MT | 8 | 2 | 1 | 1 | 1 | 13 |
| | | MTS/Gen | 5 | 2 | 0 | 0 | 0 | 7 |
| 18. | Jammu | SA/MT | 5 | 0 | 0 | 0 | 0 | 5 |
| | | MTS/Gen | 2 | 2 | 0 | 1 | 1 | 6 |
| 19. | Kalimpong | SA/MT | 4 | 0 | 0 | 0 | 0 | 4 |
| | | MTS/Gen | 3 | 1 | 0 | 0 | 1 | 5 |
| 20. | Kohima | SA/MT | 4 | 0 | 0 | 2 | 0 | 6 |
| | | MTS/Gen | 5 | 0 | 0 | 0 | 1 | 6 |
| 21. | Kolkata | SA/MT | 10 | 3 | 4 | 0 | 1 | 18 |
| | | MTS/Gen | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 22. | Leh | SA/MT | 7 | 3 | 0 | 1 | 1 | 12 |
| | | MTS/Gen | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 23. | Lucknow | SA/MT | 6 | 2 | 1 | 0 | 0 | 9 |
| | | MTS/Gen | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 24. | Meerut | SA/MT | 3 | 1 | 1 | 0 | 0 | 5 |
| | | MTS/Gen | 3 | 0 | 0 | 0 | 0 | 3 |
| 25. | Mumbai | SA/MT | 6 | 2 | 1 | 0 | 1 | 10 |
| | | MTS/Gen | 8 | 6 | 0 | 2 | 1 | 17 |
| 26. | Nagpur | SA/MT | 6 | 2 | 0 | 0 | 0 | 8 |
| | | MTS/Gen | 5 | 1 | 0 | 0 | 0 | 6 |
| 27. | Patna | SA/MT | 6 | 2 | 1 | 0 | 0 | 9 |
| | | MTS/Gen | 5 | 0 | 0 | 0 | 1 | 6 |
| 28. | Raipur | SA/MT | 5 | 0 | 0 | 1 | 0 | 6 |
| | | MTS/Gen | 6 | 0 | 0 | 3 | 1 | 10 |
| 29. | Ranchi | SA/MT | 5 | 1 | 1 | 2 | 0 | 9 |
| | | MTS/Gen | 5 | 0 | 0 | 2 | 1 | 8 |
| 30. | Shillong | SA/MT | 5 | 0 | 0 | 3 | 0 | 8 |
| | | MTS/Gen | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 31. | Shimla | SA/MT | 2 | 0 | 0 | 0 | 0 | 2 |
| | | MTS/Gen | 5 | 0 | 0 | 0 | 1 | 6 |
| 32. | Siliguri | SA/MT | 2 | 0 | 0 | 0 | 0 | 2 |
| | | MTS/Gen | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 33. | Srinagar | SA/MT | 6 | 2 | 0 | 0 | 0 | 8 |
| | | MTS/Gen | 4 | 3 | 0 | 1 | 0 | 8 |
| 34. | Trivandrum | SA/MT | 7 | 1 | 1 | 0 | 1 | 10 |
| | | MTS/Gen | 6 | 3 | 0 | 0 | 3 | 12 |
| 35. | Varanasi | SA/MT | 6 | 1 | 1 | 0 | 0 | 8 |
| | | MTS/Gen | 5 | 2 | 0 | 0 | 1 | 8 |
| 36. | Vijayawada | SA/MT | 3 | 0 | 1 | 0 | 1 | 5 |
| | | MTS/Gen | 6 | 3 | 0 | 0 | 1 | 10 |
| | Grand Total | SA/MT | 221 | 60 | 34 | 30 | 17 | 362 |
| | | MTS/Gen | 183 | 65 | 0 | 25 | 42 | 315 |

## తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగాల భర్తీ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం శాశ్వత ప్రాతిపదికన ఏఈఈ, ఏఈ, ఏటీవో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హిందూ మతానికి చెందిన అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు అర్హులు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి.

మొత్తం పోస్టుల సంఖ్య: 56

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్): 27 పోస్టులు

అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్): 10 పోస్టులు

అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ (సివిల్): 19 పోస్టులు

**ముఖ్యసమాచారం :**

**అర్హత:** బీఈ,బీటెక్ (సివిల్/మెకానికల్),ఎల్‌సీఈ/ ఎల్ఎంఈ డిప్లొమా (సివిల్ ఇంజినీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

**వయోపరిమితి:** 42 సంవత్సరాలు మించకూడదు.

**పే స్కేల్:** నెలకు ఏఈఈ పోస్టులకి రూ. 57,100-1,47,760ఏఈ పోస్టులకి రూ. 48,440-1,37,220.. ఏటీవోపోస్టులకు రూ. 37,640-1,15,500 ఉంటుంది.

**ఎంపిక ప్రక్రియ:** రాత పరీక్షలు, ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

**దరఖాస్తుల స్వీకరణకు చివరితేదీ:** నవంబర్ 23,2023 పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://www.tirumala.org

APPSC Dy.EO Exam
Paper-3
Education

# భారతీయవిద్య - ప్రాచీన, మధ్యయుగములు

ప్రాచీన కాలంలో, వైదిక మరియు బౌద్ధ అనే రెండు విద్యా విధానాలు అభివృద్ధి చేయబడ్డాయి. వేద వ్యవస్థలో భాషా మాధ్యమం సంస్కృతం, బౌద్ధ వ్యవస్థలో ఉన్నవారు పాళీ. ఆ కాలంలో విద్య వేదాలు, బ్రాహ్మణాలు, ఉపనిషత్తులు మరియు ధర్మసూత్రాలు. ఋగ్వేదం నుండి, మన ప్రాచీన విద్యాభ్యాసం విద్యార్థులను బాహ్య దేహంలోనే కాకుండా అంతర్భాగంలో కూడా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైంది. ప్రాచీన విద్య విద్యార్థులకు వినయం, సత్యసంధత, క్రమశిక్షణ, స్వావలంబన, మరియు అన్ని సృష్టిలను గౌరవించడం వంటి నీతిని అందించడంపై దృష్టి సారించింది. విద్య ఎక్కువగా ఆశ్రమాలు, గురుకులాలు, దేవాలయాలు, ఇళ్లలో బోధించారు. కొన్నిసార్లు దేవాలయాల పూజారులు విద్యార్థులకు బోధించేవారు. ఇతర దేశాలలో ఏ ఇతర ప్రాచీన విద్యా విధానంలో లేని కొన్ని ప్రత్యేకతలు మరియు ప్రత్యేకతలు ప్రాచీన భారతదేశ విద్యావిధానంలో ఉన్నాయి. విద్యార్థుల మనస్సును తాజాగా మరియు సజీవంగా ఉంచే నీలాకాశం క్రింద అడవులలో విద్య ఎక్కువగా అందించబడింది. పురాతన కాలంలో ప్రజలు సాదాసీదా జీవితాన్ని గడిపేవారు, భక్తితో మరియు కష్టపడి పని చేసేవారు.

**విద్య యొక్క లక్ష్యం**

నాణ్యమైన విద్యతో విద్యార్థులను తీర్చిదిద్దడమే విద్య యొక్క ప్రధాన లక్ష్యం. విద్య ఎక్కువగా సంస్కృతి, పాత్ర మరియు వ్యక్తిత్వం, అభివృద్ధి మరియు గొప్ప ఆదర్శాల పెంపకంపై దృష్టి సారించింది. విద్యార్థుల మానసిక, శారీరక మరియు మేధోపరమైన వ్యక్తిత్వాన్ని పొందడం, విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడం మరియు ఎలాంటి పరిస్థితిలోనైనా మనుగడ సాగించడం లక్ష్యం

**విద్య యొక్క లక్షణాలు**

ప్రాచీన కాలంలో పాఠ్యాంశాల రూపకల్పన, ఫీజుల చెల్లింపులు, బోధన వేళల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు జోక్యం చేసుకోలేదు. ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి మధ్య బలమైన అనుబంధం ఏర్పడింది. ప్రతి విద్యార్థికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించారు మరియు విద్యార్థి-ఉపాధ్యాయ సంబంధానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది, ప్రతి విద్యార్థి వారి నుండి నేర్చుకోవడానికి మరియు సూచనలను పొందడానికి వ్యక్తిగతంగా ఉపాధ్యాయులను కలుసుకునేవారు. పురాతన కాలంలో, రాజ కుటుంబాలు, అలాగే రాష్ట్రాల రాజులు, విద్యా వ్యవస్థ మరియు నాణ్యతను మెరుగుపరచడానికి తమ సంపదను విరాళంగా ఇచ్చేవారు. ఆ కాలం నాటి డిమాండ్‌లకు అనుగుణంగా సిలబస్‌ను రూపొందించారు. అప్పట్లో విద్యార్థులు తమ చదువు పూర్తయ్యే వరకు ఇళ్లు వదిలి గురువుల వద్దకు వెళ్లేవారు. ప్రారంభ వేద కాలంలో, స్త్రీ విద్యకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. విద్య విద్యార్థుల శారీరక మరియు మానసిక అభివృద్ధిపై దృష్టి పెడుతుంది. కోర్సు వ్యవధి దాదాపు 10-12 సంవత్సరాలు, పుస్తకాలు లేవు కాబట్టి విద్యార్థులు అన్ని విషయాలను గుర్తుపెట్టుకునేవారు, నేర్చుకునే సమయంలో జ్ఞాపకశక్తి కీలకపాత్ర పోషించింది. విద్యార్థులకు ఆహ్లాదకరమైన మరియు నిశ్శబ్ద అధ్యయన వాతావరణాన్ని అందించడానికి నగరాలు మరియు ప్రజలకు దూరంగా అడవులలో విద్యను అందించారు.

**పాఠ్యప్రణాళిక**

విద్యావ్యవస్థలో పాఠ్యాంశాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇది డైనమిక్ మరియు స్టాటిక్ కాదుబీ అది వివిధ దశలతో రూపొందించబడింది. మంచి పాఠ్యాంశాలను రూపొందించడం యొక్క ప్రాథమిక లక్ష్యం విద్యార్థులను శారీరకంగా మరియు మానసికంగా అభివృద్ధి చేయడమే. పాఠ్యప్రణాళికలో నాలుగు వేదాలు, ఆరు వేదాంగాలు, ఉపనిషత్తులు, దర్శనాలు, పురాణాలు, తార్క శాస్త్రం ఉన్నాయి. ఆరు వేదాంగాలు శిక్ష, ఛందస్సు, వ్యాకరణం, నిరుక్త, జ్యోతిష మరియు కల్పం కాగా, దర్శనాలు న్యాయ, బైశేషిక, యోగ, వేదాంత, సాంఖ్య, మీమాస. బీజగణితం, జ్యామితి, వ్యాకరణం వంటి వాటికి కూడా అప్పట్లో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు. పాణిని ఆ కాలంలో వ్యాకరణ రంగంలో ప్రసిద్ధి చెందాడు. బౌద్ధ వ్యవస్థ యొక్క పాఠ్యాంశాలు పిటాకాలు, అభిధర్మం మరియు సూత్రాలను కలిగి ఉంటాయి. ఈ మందుతో పాటు వేదాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడింది. బౌద్ధ అభ్యాసానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడినప్పటికీ, హిందూ అభ్యాసం బౌద్ధ అభ్యాసంలో ఒక భాగం. ఆ సమయంలో రెండు వ్యవస్థలు ఒకదానికొకటి చేయి చేయివేసాయి. విద్య పూర్తిగా మౌఖికాలు మరియు చర్చల ద్వారా జరిగింది మరియు ప్రతి సంవత్సరం పరీక్షలు నిర్వహించబడతాయి. పురాతన కాలం నాటి విద్యా విధానం యుద్ధం, సైన్యం, రాజకీయాలు, మతం వంటి అంశాలపై దృష్టి సారించింది.

**అభ్యాస పద్ధతులు**

ఆ సమయంలో ఉపాధ్యాయులు తమ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించారు మరియు వారి జ్ఞానం మరియు నైపుణ్యం స్థాయికి అనుగుణంగా వారికి బోధించేవారు. బోధన ప్రాథమికంగా మౌఖికాలు మరియు చర్చల ద్వారా, వివిధ పద్ధతులు క్రింది విధంగా ఉన్నాయి:

- అప్పట్లో పుస్తకాలు లేవు కాబట్టి క్లాసులో బోధించే విషయాలన్నీ నేర్చుకుని కంఠస్థం చేసే అలవాటు ఉండేది, టీచర్లు కూడా కంఠస్థం చేయడంలో సహకరించేవారు.
- విద్యార్థులు తమ ఉపాధ్యాయులు బోధించే కాన్సెప్ట్‌లలోకి లోతుగా డైవ్ చేసి, వాటిని నేర్చుకోవడానికి కొత్త పద్ధతులను అన్వేషించేవారు.
- నేర్చుకునే మార్గాన్ని అన్వేషించే కొన్ని కొత్త పద్ధతులు వినడం, ఆలోచించడం మరియు ఏకాగ్రతతో ఆలోచించడం.
- విద్యార్థులకు బోధించడానికి ఉపాధ్యాయులు కథా పద్ధతులను ఉపయోగించారు.
- ఉపాధ్యాయులు బోధించే అంశాలకు సంబంధించి విద్యార్థులు ప్రశ్నలు అడిగారు మరియు ఈ అంశాలపై చర్చించి విద్యార్థులకు సమాధానాలు ఇచ్చారు.
- ఆనాటి విద్య ప్రధానంగా తరగతిలో బోధించే అంశాల ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై దృష్టి పెట్టింది.
- తరచుగా విరామాలలో నిర్వహించే సెమినార్లు మరియు డిబేట్ల ద్వారా విద్యార్థులు పుష్కలంగా జ్ఞానాన్ని పొందారు.

**విద్యా సంస్థలు**

గురుకుల ఉపాధ్యాయుల స్వస్థలం, ఇక్కడ విద్యార్థులు దీక్షా కార్యక్రమం ముగించుకుని వచ్చి చదువు పూర్తయ్యే వరకు నేర్చుకునేవారు. పరిషత్‌లు లేదా అకాడమీలు విద్యార్థులు చర్చలు మరియు చర్చల ద్వారా నేర్చుకునే ఉన్నత విద్య మరియు విద్యా స్థలాలు. గోష్టి లేదా సమావేశాలు అంటే రాష్ట్రాల రాజులు ప్రతి సంస్థ నుండి పండితులను ఆహ్వానించి తమ అభిప్రాయాలను పంచుకునేవారు. ఆశ్రమాలు లేదా సన్యాసులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు వచ్చి సాధువులు మరియు ఋషుల నుండి నేర్చుకునే ఇతర అభ్యాస కేంద్రాలు. విద్యాపీఠం శృంగేరి, కంచి, ద్వారక, మరియు పూరి వంటి ప్రదేశాలలో గొప్ప ఆచార్య, శ్రీ శంకరులచే స్థాపించబడిన ఆధ్యాత్మిక అభ్యాస స్థలం. అగ్రహారాలు వారు బోధించే గ్రామాలలో బ్రాహ్మణుల సంస్థ. విహారాలు బౌద్ధులు స్థాపించిన విద్యా సంస్థలు, ఇక్కడ విద్యార్థులకు బౌద్ధమతం మరియు తత్వశాస్త్రానికి సంబంధించిన విషయాలను బోధిస్తారు

**ఉన్నత విద్యా సంస్థలు**

**1. తక్షశిల :**

తక్షశిల పురాతన కాలంలో మతం మరియు బౌద్ధమతం బోధనతో సహా ప్రసిద్ధ అభ్యాస కేంద్రంగా ఉంది. పురాతన గ్రంథాలు, చట్టం, వైద్యం, సామాజిక శాస్త్రం, ఖగోళ శాస్త్రం, సైనిక శాస్త్రం మరియు 18 శిల్పాలు మొదలైన అంశాలతో కూడిన అతని ఉన్నత విద్యాభ్యాసానికి ఇది ప్రసిద్ధి చెందింది. విశ్వవిద్యాలయంలోని ప్రసిద్ధ పండితులు గొప్ప వ్యాకరణవేత్త పాణిని, అతను నిపుణుడు. అతని వ్యాకరణం సబ్జెక్ట్ మరియు అష్టాధ్యాయిపై అతని పనిని ప్రచురించింది, స్టేట్ క్రాఫ్ట్‌లో నైపుణ్యం ఉన్న చాణక్య ఇద్దరూ ఇక్కడ చదువుకున్నారు. కాశీ, కోసల, మగధ మరియు వివిధ దేశాల నుండి విద్యార్థులు సుదీర్ఘమైన మరియు కష్టతరమైన ప్రయాణం ఉన్నప్పటికీ విశ్వవిద్యాలయానికి తరలి వచ్చారు. తక్షశిల ప్రస్తుతం వాయువ్య పాకిస్థాన్‌లో ఉన్న ఒక పురాతన భారతీయ నగరం, ఇది 1980లో యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ మరియు కల్చరల్ ఆర్గనైజేషన్ (UNESCO) ద్వారా పురావస్తు ప్రదేశం మరియు ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించబడింది.



**2. నలంద:**

జువాన్ జాంగ్ నలందకు వచ్చినప్పుడు దానిని నాలా అని పిలిచేవారు, ఇది అనేక విషయాలలో నేర్చుకునే కేంద్రంగా ఉంది. ఇక్కడ విద్యనభ్యసించేందుకు దేశంలోని, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఇక్కడికి వచ్చేవారు. వేదాలు, లలిత కళలు, వైద్యం, గణితం మరియు ఖగోళ శాస్త్రంతో సహా వివిధ విషయాలను బోధించారు. జువాన్‌జాంగ్ స్వయంగా యోగశాస్త్ర విద్యార్థి అయ్యాడు. ప్రస్తుతం భారతదేశంలోని బీహార్‌లోని రాజ్‌గిర్‌లో ఉన్న నలందను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా కూడా ప్రకటించింది. ప్రాచీన కాలంలోని ఇతర ప్రసిద్ధ సంస్థలు వల్లభి, విక్రమశిల, ఉజ్జయిని మరియు బెనారస్.

**ప్రయోజనాలు**

- ఈ వ్యవస్థ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి సారిస్తుంది.
- సైద్ధాంతిక పరిజ్ఞానం కంటే ఆచరణాత్మక జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది.
- విద్యార్థులు కేవలం ర్యాంకులు తీసుకురావడంలోనే కాకుండా, వారి ప్రధాన దృష్టి విజ్ఞానంపైనే ఉండేది.
- తరగతి గదులు విద్యార్థులకు ఆహ్లాదకరమైన అధ్యయన వాతావరణాన్ని అందించే అడవులను నిర్మించారు.
- విద్యార్థులు సమర్థవంతంగా నేర్చుకునేలా చదువులకు సంబంధించి ఎలాంటి ఒత్తిడి ఉండదు.
- పాఠ్యాంశాల ఏర్పాటులో ప్రభుత్వం జోక్యం చేసుకోలేదు,అప్పట్లో రాజులు విద్యాభివృద్ధికి సహకరించారు.

**ప్రతికూలతలు**

- గురుకులాల్లో మహిళలను చేర్చుకోలేదు.
- క్షత్రియుడికి మాత్రమే అనుమతి ఉన్నందున కుల వివక్ష ఉంది. ఏకలవ్యకు గురుకులంలో ప్రవేశం ఇవ్వలేదు.

**మధ్యయుగ విద్య**

ఎనిమిదవ శతాబ్దంలో (AD) భారీ సంఖ్యలో మహమ్మదీయులు భారతదేశంపై దండెత్తారు. మహమూద్ ఘజ్నవి భారతదేశాన్ని స్వాధీనం చేసుకున్నాడు మరియు దోచుకున్న సంపద ద్వారా దేశంలో పెద్ద సంఖ్యలో పాఠశాలలు మరియు గ్రంథాలయాలను స్థాపించాడు. తరువాత ముస్లిం నాయకులు భారతదేశంలో తమ శాశ్వత సామ్రాజ్యాన్ని స్థాపించారు, వారు కొత్త విద్యా విధానాన్ని తీసుకువచ్చారు. ప్రాచీన విద్యావిధానం సమూలంగా మారిపోయింది. అరబ్బులు మరియు టర్క్‌లు భారతదేశంలో కొన్ని కొత్త సంస్కృతులు, సంప్రదాయాలు మరియు సంస్థలను కొనుగోలు చేశారు, బౌద్ధ మరియు బ్రాహ్మణ విద్యావిధానానికి భిన్నమైన ఇస్లామిక్ విద్యా విధానంలో అత్యంత అద్భుతమైన మార్పు వచ్చింది. మధ్యయుగం, విద్యా విధానం ప్రధానంగా ఇస్లామిక్ మరియు మొఘల్ వ్యవస్థపై దృష్టి సారించింది.

**విద్య యొక్క లక్ష్యం**

మధ్యయుగ కాలంలో విద్య యొక్క ప్రధాన లక్ష్యం జ్ఞాన వ్యాప్తి మరియు ఇస్లాం ప్రచారం. ఈ విద్యా యుగం వెనుక ఉన్న లక్ష్యం ఇస్లామిక్ విద్య దాని సూత్రాలు మరియు సామాజిక సంప్రదాయాలను వ్యాప్తి చేయడం. విద్యా వ్యవస్థ యొక్క ఉద్దేశ్యం ప్రజలను మతపరమైన ఆలోచనాపరులుగా మార్చడం

**విద్య యొక్క లక్షణాలు**

విద్య వ్యాప్తికి, అభివృద్ధికి పాలకులు సహకరించారు. వారు వివిధ విద్యా సంస్థల స్థాపనలో సహాయం చేసారు మరియు దానికి నిధులు సమకూర్చారు, పెద్ద భూస్వాములు కూడా వారికి సంస్థల అభివృద్ధిలో కొంత సంపదను ఇచ్చారు. విద్యా సంస్థలపైనా, వాటి నిర్వహణపైనా పాలకుల నియంత్రణ లేదు. విద్యార్థి-ఉపాధ్యాయ సంబంధం కూడా బౌద్ధ మరియు బ్రాహ్మణ కాలం వలె మంచిగా ఉంది, అయితే ఆ సమయంలో విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో నివసించలేదు. ఉపాధ్యాయులు నేర్చుకోవడంలో ఆసక్తి కనబరిచారు. ఆ సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యక్తిగతంగా బోధించేవారు.

**పాఠ్యప్రణాళిక**

ఆ కాలంలో పుస్తకాలు లేవు కాబట్టి విద్యార్థులు తక్కిన వాటిపై రాసేవారు. విద్యార్థికి మొదటి నుంచి అక్షరాలు, ఆతర్వాత పదాలు బోధించడంపై ఒత్తిడి పెరిగింది. ఆ రోజుల్లో కాలిగ్రఫీ మరియు వ్యాకరణం బోధించే ముఖ్యమైన సబ్జెక్టులు. విద్యార్థులు "పహోరాలు" (బహుళ సంఖ్యలు) కూడా నేర్చుకున్నారు మరియు నేర్చుకునేటప్పుడు వారు దానిని గుర్తుపెట్టుకున్నారు. అరబిక్ మరియు పర్షియన్ కమ్యూనికేషన్ యొక్క ప్రధాన భాషలు మరియు ఉన్నత పోస్టులు పొందాలనుకునే విద్యార్థులకు ఈ భాషలు ముఖ్యమైనవి. ఖురాన్ పఠనం తప్పనిసరి చేయబడింది, విద్యార్థులు ఖురాన్‌ను హృదయపూర్వకంగా నేర్చుకునేవారు, ఎందుకంటే ఇది వారి పాఠ్యాంశాల్లో ముఖ్యమైన భాగం. విద్యార్థులు వారి చిన్నవయస్సులోనే ఖురాన్‌లోని మొదటి 13అధ్యాయాలను పద్యంగా చదవడం నేర్పించారు. ఇబ్న్ సినా, ఇస్లామిక్ పర్షియన్ పండితుడు మరియు ఉపాధ్యాయుడు 14 సంవత్సరాల వయస్సులో విద్యార్థులకు మాస్టర్స్‌కు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకోవాలని వ్రాశారు. ఉదాహరణకు, చదవడం, మాన్యువల్ నైపుణ్యాలు, సాహిత్యం, వైద్యం, జ్యామితి, వాణిజ్యం-వాణిజ్యం. మధ్యయుగ కాలంలో లౌకిక మరియు మతపరమైన విద్య వంటి రెండు రకాల విద్యలు ఉండేవి. మత విద్య ఖురాన్, మొహమ్మద్ మరియు అతని దండయాత్రలు ఇస్లామిక్ చట్టాలు మరియు ఇస్లామిక్ చరిత్రను అధ్యయనం చేస్తుంది. లౌకిక విద్యలో అరబిక్ సాహిత్యం, వ్యాకరణం, చరిత్ర, తత్వశాస్త్రం, గణితం, భౌగోళిక శాస్త్రం, రాజకీయాలు, ఆర్థిక శాస్త్రం, గ్రీకు భాష మరియు వ్యవసాయం అధ్యయనం ఉంటుంది



యన్.జగదీష్
ఫ్యాకల్టీ, తిరుపతి

# నారా లోకేష్ సహకారంతో బండ్ల పంపిణీ



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సంయుక్త సహకారం గ్రామం లో 12 మందికి టిఫిన్ ,తోపుడు బండ్లు,ఫ్లాట్ఫారం రిక్షా , ఇస్త్రీ బండి లను పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం గ్రామం లో లబ్ధిదారులకు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కర్త నందం అబద్దయ్య, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తోట పార్థసారథి, టీడీపీ నాయకులు ఈ బళ్ళను అందజేశారు. మీనిగ కమల,గుడిమెట్ల శ్రీనివాసరావు, కనపాల రత్తమ్మ, ఆవుల రత్నకుమారి లకు టిఫిన్ బండ్లు అందించగా పడమట రత్నకుమారి, తోకల పద్మ,పందిపాటి మేరమ్మ, షేక్ కరిముల్లా, ముతకన రాజి,షేక్ గబ్బర్ లకు తోపుడు బండ్లును, కలపాల రెడ్డి చిన్నప్పస్వామి కి ఫ్లోట్ఫారం రిక్షా , నున్న వెంకటకిషోర్ కు ఇస్త్రీ బండిని, కిరణ్ చంద్ అందజేశారు. టీఫిన్, తోపుడు బండ్లును, ప్లాట్ఫారం రిక్షా , ఇస్త్రీ బండి లను ఉచితంగా అందజేయడం పట్ల నారా లోకేష్కు, కిరణ్ చంద్ కు, తెలుగుదేశం పార్టీ కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పేదల జీవనోపాధి కోల్పోయేలా జగన్ ప్రభుత్వ వ్యవహారిస్తోందని, ప్రభుత్వం లేకపోయినా,టీడీపీ ని పలు ఇబ్బందులు పెడుతూ ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ఆగకుండ నారా లోకేష్ అమలు చేస్తున్నారన్నారని అన్నారు . నియోజకవర్గంలో నారా లోకేష్ గారు తన సొంత ఖర్చు తో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు రాజకీయ నాయకులందరికీ ఆదర్శనీయమని,నారా లోకేష్ స్ఫూర్తి తో సేవా కార్యక్రమం లో భాగంగా పలువురి జీవనోపాదికి అండగా నిలువాలనే లక్ష్యం తో ముందుకు సాగుతున్న జవ్వాది కిరణ్ చంద్ కి అభినందనలు తెలిపారు, నియోజకవర్గం లో వ్యాపారులకు తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, శ్రామికులకు ఫ్లాట్ ఫామ్ రిక్షాలు, ఇస్త్రీ బండ్లు ఉచితంగా అందజేసి నారా లోకేష్ వారి కుటుంబాల్లో వెలుగులు నింపు తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, గుడిమెట్ల మరియదాస్, యోమినేని సుధాకర్, మీనిగల వెంకటేష్, కటారి సాంబయ్య, జాలాది సందీప్, ఎండి కరిముల్లా, బోయపాటి రమేష్, జవ్వాది రామారావు, కాకర్లమూడి సారంగపాణి,కంచర్ల బుల్లబ్బాయి, శానం రఘు, షేక్ ఖదీర్, గుడిమెట్ల శంకర్, చంటి, మీసాల ప్రమీల, షేక్ రజాక్, షేక్ అహ్మద్, పవన్, గోపీ పాల్గొన్నారు.

# ఒకతరం యువతకి స్ఫూర్తి విరాట్ కోహ్లీ

## జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అసాధారణ భారత క్రికెట్ ఆటగాడు , అభిమానులు ముద్దుగా కింగ్ కోహ్లీగా పిలుచుకునే విరాట్ కోహ్లీ తన అద్భుతమైన ఆటతో ఒకతరం యువతకి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తాడని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. విరాట్ కోహ్లీ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం శ్రీనివాసరావుతోటలో ఆయన అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆళ్ళ హరి మాట్లాడుతూ క్రికెట్ రంగంలో కోహ్లీ చరిత్ర ఒక సువర్ణాక్షరాలతో లికించదగినదని కొనియాడారు. భారతదేశ క్రికెట్ టీమ్ కి కెప్టెన్ గా అన్ని విభాగాల్లో యాభై శాతానికి పైగా విజయాలను అందించిన ఘనత ఒక్క కోహ్లీకి మాత్రమే సాధ్యమైందన్నారు. క్రికెట్ రంగంలో ఎన్నో రికార్డులు కోహ్లీ ముందు చిన్నబోయాయన్నారు. భవిష్యత్ క్రీడాకారులకు , ప్రధానంగా యువ క్రికెటర్లకు కోహ్లీ ఒక గ్రంధాలయమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ క్రికెట్ కప్ పోటీల్లో సైతం విరాట్ కోహ్లీ తనకు మాత్రమే సాధ్యమైన ఆట తీరుతో సంచలనాలు సృష్టిస్తున్నాడన్నారు. ఈ సందర్భంగా వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత్ ప్రపంచ కప్ ను సొంతం చేసుకుంటుందన్న ఆశాభావాన్ని ఆళ్ళ హరి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోహ్లీ అభిమానులు యామిని విద్యాధరి , తాత్విక , గృహాలక్ష్మి , రామ్ చరణ్ , డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దీన్ , కొలసాని బాలకృష్ణ , గద్దం రోశయ్య , పసుపులేటి నరసింహారావు ,కోటంసెట్టి బాలు ,బాలకృష్ణ , నందూరి స్వామి , రేవంత్ , హాఫీజ్ , యూసుఫ్ , సలామ్ , రామ్ చరణ్ , సాయి , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం:డిఎస్పీ జనార్ధనరావు




**తెనాలి,మేజర్ న్యూస్:** సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని,జర్నలిస్టుల సేవలు అభినందనీయమని డిఎస్పీ బి.జనార్ధనరావు అన్నారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 16 వార్షికోత్సవ వేడుకలు ఆదివారం తెనాలిలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కుర్రా శ్రీను ఆధ్వర్యంలో అనాధలకు అన్నదానం చేసారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్పీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ పనిచేస్తుందని,16 వ వార్షికోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు.కుర్రా శ్రీను సేవలను ప్రశంసించారు బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ మహాత్మగాంధీ సేవా శాంతి ఆశ్రమంలో వృద్ధులకు జరిగిన అన్నదాన కార్యక్రమంలో తాలూకా ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఫెడరేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారిని సత్కరించారు.రామలింగాచారి ఫెడరేషన్ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఫెడరేషన్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టులు బచ్చు సురేష్ బాబు,ఎస్.ఎస్ జహీర్ ను ఫెడరేషన్ సభ్యులు సత్కరించారు.గత 16 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ అలుపెరగని పోరాటాలని జర్నలిస్టుల సమస్యల పరిష్కరించడంలో ముందుంటుందని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్,డివిజన్ కార్యదర్శి డి.కోటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి శ్యామ్ సాగర్,కార్యదర్శి పుట్ట పున్నయ్య,వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.సుబ్బారావులు అన్నారు.కార్యక్రమంలో నాయకులు జి.ప్రకాశరావు, అచ్చుత సాంబశివరావు,బి.చంద్రమోహన్ సభ్యులు వి.లక్ష్మణరావు, ఉనం భూషణం, మునిపల్లి శ్రీకాంత్,ఎం . ప్రసాద్,డి.రవికిరణ్,అత్తోట సంజయ్, ఎస్.జె శ్యామ్యూల్, ఎం.బాస్కర్, కరేటి సాంబశివరావు,యు.కోటేశ్వరరావు ,దాసరి వెంకటేశ్వరరావు,కె.కృష్ణ,బి.ప్రవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# ధనదాహంతోనే ఎమ్మెల్యే రోశయ్య దేవుని పేరుతో మహా కుంభాభిషేకంకు సన్నద్ధం..!

## టిడిపి నాయకుల ఆరోపణ

**పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** పెదకాకాని శివాలయంలో కుంభాభిషేకానికి రాజ గురువు స్వరూపానంద స్వామిని తీసుకొని వచ్చి కుంభాబిషేకం నిర్వహించి అధికార పార్టీ నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడటం నిజం కదా..? అని పెద్దకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ ఆరోపించారు. పొన్నూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులు ఇచ్చిన ధనాన్ని స్వామివారికి పూజా కార్యక్రమాలను నిర్వహించకుండా తమ ఇష్టానుసారం ధనాన్ని వినియోగించి ఎమ్మెల్యే రోశయ్య దుర్వినియోగం చేశారని చెప్పారు.దసరా ఉత్సవాలు నామమాత్రంగా నిర్వహించడం దారుణంమని, దసరా ఉత్సవాలలో సంప్రదాయం ప్రకారం కాకుండా తూ..తూ మంత్రంగా స్వామివారి ఊరేగింపు ఎందుకు నిర్వహించారో ప్రజలకు భహిర్గతం చేసే ధైర్యం ఎమ్మెల్యే రోశయ్య ఉందా ..!అని ఆయన ప్రశ్నించారు. 80లక్షల రూపాయల దేవాలయ నిధులను పంచాయితీ రోడ్ నిర్మాణానికి ఎందుకు ఖర్చు పెట్టారు ..? దేవాలయ నిధులను దేవాలయ అభివృద్ధికి కాకుండా పంచాయితీ రోడ్ నిర్మాణానికి వినియోగించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని నిలదీశారు.50లక్షల రూపాయల దేవాలయ నిధులను సెంట్రల్ లైటింగ్ కోసం వాడవలసిన అవసరం ఏమొచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పరమ పవిత్రంగా భక్తులు కొలిచే శివాలయం దేవస్థాన పాలక మండలి అధ్యక్షుడుగా నేర చరిత్ర కలిగిన వ్యక్తిని ఎందుకు నియమించవలసి వచ్చిందో అర్థం కావటం లేదన్నారు. అతని పై పెదకాకాని పోలీస్ స్టేషన్ లో అనేక కేసులు ఉన్న విషయం మీకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ఆలయ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ,మాంసాహారం వండుతున్నా వారిపై ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

చేబ్రోలు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు మాట్లాడుతూ చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ వద్ద గల శ్రీ బాలకోటేశ్వరస్వామి వారి శివలింగం పునరుద్ధరణకు అనుమతి లేకుండా పెద్దలందరిని పిలిచి చందాలు వసూళ్ళు చేస్తుంటే, మీరు చేసే దుర్మార్గపు పనులు చూసి అనువంశక ధర్మకర్తలు కోర్టు కు వెళ్ళి మీరు చేసే దారుణాలను ఆపిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

మహాశివరాత్రి పర్వదినము సందర్భంగా దేవాలయాల్లో పూజలు నిర్వహించవలసిన పూజారులను దేవాలయంలో ఉండనివ్వకుండా వారిని అమానుషంగా అవమానించి బయటకు పంపవలసిన అవసరం ఎందుకు వచ్చిందో ఎమ్మెల్యే రోశయ్య ప్రజలకు అవసరం ఉందన్నారు. దేవాలయ అభివృద్ధి కమిటీ పేరుతో ఒక ప్రైవేట్ కమిటీని వేసి లక్షలాది రూపాయల చందాల రూపంలో వసూలు చేసిన నగదు ఏమయ్యాయో ప్రజలకు వివరించాలని ఆయన కోరారు.

కార్వీ భూముల్లో మైనింగ్ పేరుతో అక్రమాలకు పాల్పడటమే కాకుండా దేవాలయ ఆస్తులు సైతం దోచుకోవటమే పనిగా మార్చుకున్న కిలారి రోశయ్య మీరు చేసిన అక్రమాలకు తగిన మూల్యం చెల్లించే కాలం చాలా దగ్గర పడిందని హెచ్చరించారు. పొన్నూరు పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పొన్నూరు శ్రీ సాక్షి భావన్నారాయణ స్వామి వారి మహా కుంబాభిషేకం పేరుతో అధికార పార్టీ నాయకులు అక్రమ వసూళ్లకు తెరలేపారని, దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతి లేకుండానే ఒక కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా వసుళ్ళకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెర లేపారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ చూడని వింతలు విడ్డూరాలు ఎమ్మెల్యే



రోశయ్య హయాంలో చూడాల్సివస్తున్నందుకు విచారంగా ఉందని తెలియజేశారు. కుంభాభిషేకం ఎవరి డబ్బుతో చేయాలి దేవాలయ ఆదాయంతో చేయాలని తెలియజేశారు .లేకపోతే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి చెయ్యాలి లేదంటే ప్రజల నుండి స్వచ్ఛందంగా వచ్చిన చందాల నుండి చేయాలని తెలియజేశారు. వివిధ వ్యాపార సంస్థల అసోసియేషన్ వారిని పిలిపించి మీరు చందాలు వసూలు చేయండి ..అంత వసూలు చేయండి అని చెప్పటం సబబు కాదని హితవు పలికారు.వసూళ్ళు చేసిన డబ్బుకు ఎవరు జవాబుదారులుగా ఉంటారు ప్రజలకు చెప్పగలరా..అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను ప్రశ్నించారు.

ఆటోనగర్ పేరుతో శ్రీ సాక్షి భావనారాయణ స్వామి భూములు కాజేయాలని చూశారని విమర్శించారు. ఇప్పుడు కుంభాభిషేకం పేరుతో అక్రమ వసూళ్లకు తెరలేపి వసూళ్ళు సేకరణకు సిద్ధపడ్డారని, దేవుణ్ణి సైతం దోచుకోవటానికి నీకు మనస్సు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

పొన్నూరు మండల టిడిపి అధ్యక్షులు బండ్లమూడి బాబురావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య ఎక్కడా లేనివిధంగా ఆలయ ధర్మకర్తల మండలి బోర్డ్ సభ్యురాలిగా ఆయన సతీమణిని నియమించుకొని ఇష్టానుసారం వ్యవహరించడం ప్రశ్నించిన వారిని బెదిరించడం ఆనవాయితీ అయిపోయిందన్నారు.